# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 07-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 217 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి

- సంతాపం తెలిపిని ఇరు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

హైదరాబాద్,సెప్టెంబర్26(నిజం చెపుతాం)సీనియర్ జర్నలిస్ట్,ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారా యణ మృతి చెందారు. గురువారం ఉదయం అపార్టుమెంట్‌పై వాకింగ్ చేస్తుండగా ఆదినారాయణ ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ను సమీపంలోని ఆస్పత్రికి తరలించా రు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

## 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

హైదరాబాద్,సెప్టెంబర్26(( నిజం చెపుతాం

మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది.



## రూటు మార్చిన ఇజ్రాయెల్..

కొద్ది రోజులుగా లెబనాన్, ఇరాన్‌పై దాడులు ప్రతిదాడులకు దిగుతూ వస్తోన్న ఇజ్రాయెల్.. తన రూటు మార్చింది. తాజాగా గాజాపై దృష్టి సారించింది.హమాస్‌ను లక్ష్యంగా చేసుకుంది. సెంట్రల్ గాజాలో హమాస్ స్థావరాలపై బాంబుల వర్షాన్ని కురిపిస్తోంది. ఈ ఘటనలో ఇప్పటివరకు 24 మంది దుర్మరణం పాలయ్యారు. 94 మంది గాయపడ్డారు.మొన్నటివరకు లెబనాన్, ఆ తరువాత ఇరాన్‌పై వరుస దాడులను చేపట్టింది ఇజ్రాయెల్. ఈ రెండు దేశాలు తనపై వేర్వేరుగా యుద్ధానికి దిగిన నేపథ్యంలో ప్రతిదాడులను నిర్వహించింది. హెజ్బొల్లా స్థావరాలు, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ బలగాలపై మిస్సైళ్లను సంధించింది.లెబనాన్‌లో హెజ్బొల్లా అధినేత హసన్ నస్రల్లా దారుణ హత్యకు ప్రతీకారంగా ఇరాన్.. ఇటీవలే ఇజ్రాయెల్‌పై దండెత్తిన విషయం తెలిసిందే. కొన్ని గంటల వ్యవధిలో 181 శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణులను సంధించింది. రాజధాని టెల్ అవివ్ సహా అనేక ప్రాంతాలు ప్రస్తుతం ఇరాన్ టార్గెట్‌లోకి వచ్చాయి.హెజ్బొల్లాను దాదాపుగా నామరూపాల్లేకుండా చేస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులకు దిగుతుందనే విషయం ఊహించిందే అయినప్పటికీ- గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇంత భారీ ఎత్తున మిస్సైళ్లతో దాడికి దిగడం అనేది చర్చనీయాంశమైంది. అదే సమయంలో ఒక్క ఇరాన్‌ను మాత్రమే కాకుండా లెబనాన్‌లో గల హెజ్బొల్లా స్థావరాలపైనా యుద్ధానికి దిగింది ఇజ్రాయెల్. ఇప్పుడు హమాస్‌ను నిర్మూలించడంపై దృష్టి సారించింది. ఆ దేశ కాలమానం ప్రకారం ఈ తెల్లవారు జామున సెంట్రల్ గాజాలో గల దాయిరా అల్-బలాహ్‌లో గల హమాస్ స్థావరాలపై భారీగా బాంబులతో దాడి చేసింది. మిస్సైళ్లను సంధించింది. ఈ ఘటనలో 24 మంది మరణించారు. 94 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మృతుల సంఖ్య మరింత పెరుగుతుందనే అంచనాలు వ్యక్తమౌతోన్నాయి.ఈ విషయాన్ని హమాస్ ధృవీకరించింది. మసీదు, దానికి ఆనుకుని ఉన్న ఓ స్కూల్‌పై ఇజ్రాయెల్ దాడికి పాల్పడిందని ఆరోపించింది.



## రైతు రుణమాఫీపై తేల్చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్,అక్టోబర్7: (నిజం చెపుతాం) మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల గడువు సమీపిస్తోన్న కొద్దీ.. రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఈ నెల మూడో వారంలో షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అన్ని పార్టీలు ప్రచార కార్యక్రమాలపై దృష్టి సారించాయి.రోడ్ షోలు, బహిరంగ సభలతో హోరెత్తిస్తోన్నాయి.ప్రస్తుతం అక్కడ అధికారంలో ఉన్న శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం)- బీజేపీ- ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) సంకీర్ణ కూటమి తరఫున ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. శనివారం నాడు ఆయన మహారాష్ట్రలో పర్యటించారు. బహిరంగ సభల్లో ప్రసంగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సారథ్యంలోని మహా వికాస్ అగాఢీ కూటమిపై ఘాటు విమర్శలు చేశారు. ఈ కూటమి అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇస్తుందని, ఆ తరువాత విస్మరిస్తుందనీ ఆరోపించారు. దీనికి ఉదాహరణగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రస్తావించారు.రైతులకు రుణాలను మాఫీ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఏడాది గడుస్తోన్నప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ అమలు కాలేదంటూ ప్రధాని మోదీ విమర్శించారు. దీనిపై రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయనకు బహిరంగ లేఖ రాశారు. రైతుల రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలను అందులో పొందుపరిచారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రుణ మొత్తం రెండు లక్షల రూపాయల్లోపు ఉన్న రైతులందరికీ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే మాఫీ చేశామని రేవంత్ స్పష్టం చేశారు. ఈ ఏడాది జులై 18వ తేదీన లక్ష రూపాయల్లోపు రుణాలు ఉన్న 11,34,412 మంది రైతుల అకౌంట్లకు 6,034.97 కోట్లు, అదే నెల 30వ తేదీన లక్షన్నర లోపు రుణాలు ఉన్న 6,40,823 మంది రైతుల అకౌంట్లకు 6,190.01 కోట్లు, ఆగస్టు 15వ తేదీన రెండు లక్షల రూపాయల వరకు రుణాలు ఉన్న 4,46,832 మంది రైతుల అకౌంట్లకు 5,644.24 కోట్లను బదిలీ చేసినట్లు చెప్పారు.తెలంగాణ ఆవిర్భవించిన తరువాత ఒకేసారి ఇన్ని వేల కోట్ల రూపాయల మేర రుణాలను మాఫీ చేయడం ఇదే తొలిసారి అని మోదీకి గుర్తు చేశారు రేవంత్ రెడ్డి. త్వరలోనే ఈ పథకాన్ని రెండు లక్షల రూపాయలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ కూడా బంగారంతో సమానమైనవిగా రైతులు ప్రశంసిస్తోన్నారని గుర్తు చేశారు. మూడు విడతల్లో 22,22,067 మంది రైతులకు చెందిన 17,869.22 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసినట్లు వివరించారు.



## కేసీఆర్ కనిపించడం లేదంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

హైదరాబాద్,అక్టోబర్6,(నిజం చెపుతాం) మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కనిపించడం లేదని, ఆయన ఎక్కడున్నారో వెతకాలంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది.ఈ మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు కార్యకర్తలతో కలిసి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ.. పదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్.. ప్రస్తుతం గజ్వేల్ ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీలో జరిగే చర్చల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పోలీసులు పది రోజుల్లో ఆచూకీ తెలపకపోతే.. తామే ఆయన కోసం గాలింపు చర్యలు చేడతామని శ్రీకాంత్ రావు తెలిపారు.కాగా, గత సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు కురిసన సమయంలో హైదరాబాద్ నగరంలో కేసీఆర్ కనబడటం లేదంటూ పలు పోస్టర్లు వెలిసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలు వరదల్లో కష్టాలు పడుతుంటే ప్రతిపక్ష నేత కేసీఆర్ పత్తా లేడు అంటూ సదరు పోస్టర్లలో పేర్కొన్నారు. అయితే, ఈ పోస్టర్లు ఎవరు ఏర్పాటు చేశారనేది మాత్రం తెలియరాలేదు.భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ వరద బాధితులను పరామర్శించేందుకు బయటకు రాకపోవడంపై అప్పటికే అధికార పక్షం నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ కనబడుట లేదు అంటూ పోస్టర్లు ప్రత్యక్షం కావడం కలకలం రేపింది. ఆ తర్వాత తాజాగా, సీఆర్ సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో ఆయన కనిపించడం లేదంటూ పోలీసులకు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదు

- మూసీ సుందరీకరణ ప్రాజెక్టు చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం
- మూసీ పరీవాహక ప్రాంతం బఫర్ జోన్ లో ఉన్న ఇళ్ల తొలగింపు
- మూసీ నిర్వాసితులను ఆదుకుంటామన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ కుటుంబం పేదలను రెచ్చగొడుతోందని ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్6: (నిజం చెపుతాం) మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టును సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఈ క్రమంలో మూసీ నది పరీవాహక ప్రాంతం బఫర్ జోన్ లో ఉన్న ఇళ్లను తొలగిస్తోంది. ఈ నేపథ్యంలో, సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఎవరు అడ్డుపడినా మూసీ ప్రక్షాళన ఆగదని, మూసీ మురికిని వదిలిస్తామని స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఇవాళ మూసీ నది అంటే మురికి కూపం అనే పేరు స్థిరపడిపోయింది. ప్రజలు నిరాశ్రయులవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్ల రిజర్వాయర్లతో ఎవరి భూములు పోలేదా? మల్లన్నసాగర్ పరిధిలో రైతులను కొట్టి, తొక్కించి, బలవంతంగా ఖాళీ చేయించారు. కేసీఆర్ కుటుంబం ఇప్పుడు పేదలను రెచ్చగొడుతోంది... కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏనాడైనా పేద ప్రజల కోసం ఏమైనా చేశారా?" అని రేవంత్ రెడ్డి నిలదీశారు. అనవసర విమర్శలు పక్కనబెట్టి, మూసీ నిర్వాసితులను ఎలా ఆదుకుందామో సలహాలు ఇవ్వండి అని విపక్షాలకు సూచించారు.

## తెలంగాణ బియ్యమే... కావాలంటూ ఫిలిప్పీన్స్ పట్టు



హైదరాబాద్,అక్టోబర్6: (నిజం చెపుతాం) తెలంగాణ బియ్యం కావాలంటూ ఫిలిప్పీన్స్ దేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ దేశ ఆహార, వ్యవసాయశాఖ మంత్రి రోజేర్స్ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి ఈ విషయంపై చర్చించారు.ఫిలిప్పీన్స్? ప్రతినిధులు కొద్దిరోజుల క్రితం రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఇతర నిపుణులతో మాట్లాడి వెళ్లారు.ఈ క్రమంలో పౌర సరఫరాల భవన్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్?, ఫిలిప్పీన్స్ మంత్రి రోజేర్స్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి 3 లక్షల టన్నుల బియ్యం ఎగుమతుల అంశం ప్రతిపాదనపై ప్రాథమికంగా చర్చించారు. తెలంగాణ బియ్యం నాణ్యత గణనీయంగా మెరుగుపడిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్రంలో ధాన్యం రకాలు, బియ్యం నాణ్యతపై మంత్రి వివరించారు. విదేశాలకు బియ్యం ఎగుమతులపై ప్రస్తుతం 10 శాతం సుంకం? ఉంది. సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న నేపథ్యంలో బియ్యం ఎగుమతుల విషయంలో సుంకం మినహాయింపుపై రాష్ట్రప్రభుత్వం దృష్టి పెట్టింది.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిర్ణయించారు. ఆయన త్వరలో ఫిలిప్పీన్స్‌కు వెళ్లి మరో దఫా చర్చలు జరపనున్నారు. ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చాక బియ్యం ధరపై నిర్ణయంపై తీసుకోనున్నట్లు పౌరసరఫరాలశాఖ వర్గాలు తెలిపాయి.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఫిలిప్పీన్స్ మంత్రి ఇద్దరూ పూర్తి పరస్పర సహకారానికి హామీ ఇచ్చారు. ఒప్పందం త్వరలో కార్యరూపం దాల్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది కార్యరూపం దాలిస్తే తెలంగాణ పౌరసరఫరాల శాఖకు మరో అవకాశం అవుతుంది.బియ్యం నాణ్యతను మెరుగుపరచడం, ప్రమాణాలకు అర్హత ఉండటంతో, తమ వరి సంవత్సరాల విరామం తర్వాత ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి అయ్యే అవకాశం ఉంది అని అధికారులు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ మార్కెట్‌లో ప్రాధాన్యతనిచ్చే చక్కటి రకాల సాగును ప్రోత్సహిస్తోంది. వరి 12 మిలియన్ ఎకరాలకు పైగా సాగు చేయబడుతోంది. వార్షిక ఉత్పత్తి 26 మిలియన్ టన్నుల క్రమంలో ఉంది. రాష్ట్రంలో 220కి పైగా వరి రకాలను పండిస్తున్నారు. దేశం నుంచి బియ్యం ఎగుమతుల విషయానికొస్తే, భారతీయ వరి రకాలు 100 దేశాలలో మెరుగైన మార్కెట్‌ను కలిగి ఉన్నాయి. గ్లోబల్ మార్కెట్ వాటాలో దేశం 45 శాతాన్ని ఆక్రమించిందని, భవిష్యత్తులో 2030 నాటికి అనేక దేశాలకు ఆహారం అందించేందుకు భారత్‌లో మిగులు బియ్యం లభిస్తుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వివరించారు.

## 6 వికెట్ల తేడాతో భారత్ విజయభేరి

- దుబాయ్ లో టీమిండియా ఐ పాకిస్థాన్
- రాణించిన తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి

యూఏఈ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 వరల్డ్ కప్ లో తొలి మ్యాచ్ లో ఓటమిపాలై... సెమీస్ అవకాశాలను క్లిష్టంగా మార్చుకున్న భారత అమ్మాయిలు... చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్ లో అదరగొట్టారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై అన్ని రంగాల్లో అధిపత్యం కనబర్చుతూ, 6 వికెట్ల తేడాతో ఘనవిజయం అందుకున్నారు.దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ గ్రూప్-ఏ మ్యాచ్ లో పాకిస్థాన్ మొదట 20 ఓవర్లలో 8 వికెట్లకు 105 పరుగులు మాత్రమే చేసింది. తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి 3 వికెట్లతో రాణించింది. ఇక, 106 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా మహిళల జట్టు 18.5 ఓవర్లలోనే ఛేదించింది. 4 వికెట్లకు 108 పరుగులు చేసి విజయభేరి మోగించింది. టీమిండియా ఇన్నింగ్స్ లో ఓపెనర్ షెఫాలీ వర్మ 32, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 29, జెమీమా రోడ్రిగ్స్ 23 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ విజయంతో భారత్ సెమీస్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. నాకౌట్ దశకు చేరాలంటే గ్రూప్ దశలో మిగిలిన రెండు మ్యాచ్ ల్లోనూ టీమిండియా తప్పక గెలవాల్సి ఉంటుంది. భారత అమ్మాయిలు తమ తదుపరి మ్యాచ్ లను శ్రీలంక, ఆస్ట్రేలియా జట్లతో ఆడాల్సి ఉంది. గ్రూప్ దశలో న్యూజిలాండ్ తో జరిగిన తొలి మ్యాచ్ లో టీమిండియా ఓడిపోవడం సెమీస్ అవకాశాలపై ప్రభావం చూపింది.

## చెన్నై మెరీనా బీచ్ లో తొక్కిసలాట... నలుగురి మృతి

- చెన్నై మెరీనా బీచ్ లో నేడు ఎయిర్ షో
- వేలాదిగా తరలివచ్చిన సందర్శకులు
- విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట



చెన్నై,అక్టోబర్6,(నిజం చెపుతాం) చెన్నై నగరంలోని ప్రఖ్యాత మెరీనా బీచ్ లో విషాదం చోటుచేసుకుంది. ఇవాళ మెరీనా బీచ్ లో ఎయిర్ షో నిర్వహించగా, ఈ ప్రదర్శన తిలకించేందుకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. దాంతో తొక్కిసలాట చోటుచేసుకోగా, నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడగా, వారిని చెన్నైలోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. రద్దీ ఎక్కువగా ఉండడం, వాతావరణంలో అధికవేడిమి, ఉక్కపోత కారణంగా సందర్శకుల్లో కొందరు సొమ్మసిల్లి పడిపోయారు. ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగినట్టు తెలుస్తోంది.



## 7,8 ఢిల్లీలో పర్యటించనున్న ఏపీ సీఎం చంద్రబాబు

- ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన
- ప్రధాని మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులతో సమావేశాలు
- కీలక అంశాలపై చర్చ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండ్రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆయన రేపు, ఎల్లుండి దేశ రాజధానిలో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర కేంద్ర మంత్రులను చంద్రబాబు కలవనున్నారు. రేపు (అక్టోబరు 7) సాయంత్రం 4.30 గంటలకు ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. అనంతరం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలవనున్నారు. ఎల్లుండి (అక్టోబరు 8) అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్ లతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఇటీవల విజయవాడ వరదల అనంతరం సీఎం చంద్రబాబు తొలిసారి ప్రధాని మోదీని కలవనున్నారు. దాంతో, వరద సాయం విడుదల అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించే అవకాశాలున్నాయి. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, విశాఖ ఉక్కును సెయిల్ లో విలీనం, పోలవరం ప్రాజెక్టుకు నిధులు, అమరావతికి వరల్డ్ బ్యాంకు నిధుల విడుదలకు ఆటంకాలు లేకుండా చూడడంపై కేంద్రం పెద్దలతో చంద్రబాబు చర్చించనున్నారు.

## బెల్ట్ షాపుల నిర్మూలనకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్న గ్రామస్తులు



బెల్ట్ షాపులు నిర్మూలించిన గ్రామాలకు వెంటనే 10 లక్షల రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే

రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు

మీ వల్ల గ్రామాల్లో తాగకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసుకుంటున్నారు అంటూ ఎమ్మెల్యేకి మహిళల కితాబు

మునుగోడు అక్టోబర్ 06 (నిజం న్యూస్): ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతి ఒక్కరు తాగుడు ఆలోచన మానుకోవాలని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా బెల్ట్ షాపులను నిర్మూలించాలని గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆలోచనకు ఆచరణకు గ్రామాలకు గ్రామాలే కదిలి వస్తున్నాయి... గ్రామాలలో బెల్ట్ షాప్ నిర్మూలన కమిటీలు నిర్వహించుకుని బెల్ట్ షాపులు నిర్వహించకుండా చూస్తున్నారు గ్రామస్తులు...బెల్ట్ షాపులు నిర్మూలించిన గ్రామాలకు అభివృద్ధిని నిధులు మంజూరు చేస్తున్నారు గౌరవ ఎమ్మెల్యే...మునుగోడు మండలం రావి గూడెంలో బెల్ట్ షాపులు నిర్మూలించినందుకు కమిటీ సభ్యులను మునుగోడు లోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో సన్మానించి అభినందనలు తెలిపారు.. వెంటనే రావి గూడెం గ్రామ అభివృద్ధికి పది లక్షల నిధులు మంజూరు చేశారు... బెల్ట్ షాపులను నిర్మూలించిన కమిటీ మెంబర్లైన మహిళల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు... మీరు తీసుకున్న బెల్ట్ షాపుల నిర్మూలన నిర్ణయం వల్ల ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పనిచేసుకుంటున్నారని తాగుడు జోలికే వెళ్లట్లేదని ఆనందం వ్యక్తం చేశారు... గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాపులు ఉండడంవల్ల యువత మద్యానికి బానిసై చెడు వైపు వెళ్తున్నారని కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎట్టి పరిస్థితులలో బెల్ట్ షాపులు మూసివేయాల్సిందేనని, ఉదయం నుండి సాయంత్రం వరకు తాగుడు అరికట్టాల్సిందేనని తేల్చి చెప్పారు...

## ఆర్టీసీ బస్సు ఎక్కిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



మునుగోడు అక్టోబర్ 06 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని పలు వీధుల్లో అభివృద్ధి పనుల పరిశీలన లో భాగంగా మునుగోడు బస్ స్టేషన్ సందర్శించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అప్పుడే చౌటుప్పల్ నుండి మునుగోడు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు మునుగోడు బస్టాండ్ కి రావడంతో ఆర్టీసీ బస్సు ఎక్కి మహిళలను పలకరించారు...మహిళలకు ఉచిత బస్ ప్రయాణం ఎలా ఉందని కాసేపు ముచ్చటించారు... ప్రతిరోజు ఎంతమంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని డ్రైవర్ ని అడిగి తెలుసుకున్నారు... అయితే ఉచిత ప్రయాణం చేసేవాళ్లము దర్జాగా కూర్చుంటున్నామని టికెట్ తీసుకున్న వాళ్లకు బస్సులో సీటు దొరకడం లేదని ఒక మహిళ చెప్పిన మాటతో బస్సులో ఒక్కసారిగా అందరూ నవ్వారు...

## శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా పూజలు అందుకున్న అమ్మవారు



సాదువెల్లిలో మహా అన్నప్రసాద కార్యక్రమం

యాదగిరిగుట్ట, అక్టోబర్6 (నిజం చెపుతాం)

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని యాదగిరిగుట్ట మండలంలోని సాదువెల్లి గ్రామంలో దుర్గా దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన దుర్గామాత ఆదివారం శ్రీ లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి ఉత్సవ కమిటీ, దాతల సహకారంతో మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత డొంకెన బాలరాజు గౌడ్,ఉత్సవ కమిటీ సభ్యులు డొంకెన గణేష్, బింగి గణేష్,కె. జ్ఞానేశ్వర్, కొంగరి బాలకృష్ణ,కుందనపల్లి సిద్ధులు,గుజ్జుక రవి, జె.కుమార్,ఓ.సాయి,కె.నరహరి, డి.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న:ఇంజ మహేష్



రాజాపేట,అక్టోబర్ 6(నిజంచెపుతాం) రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మరణించగా ఆదివారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పి.సమ్మయ్య,కోయ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి కుమారుడు హార్దిక్ రెడ్డి పుట్టినరోజు



మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో

సంస్థాన్ నారాయణ పురం,అక్టోబర్6( నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు,చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,కుమారుడు హార్దిక్ రెడ్డి,జన్మదినం సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని కలిసి ఆయన సమక్షంలో పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,కి హార్దిక్ రెడ్డి చిత్రపటాన్ని బహుకరించారు.పుట్టినరోజు సందర్భంగా హార్దిక్ రెడ్డి,కి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారబోయిన రవి,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నీరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత..



బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం అక్టోబర్6,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం గత కొద్దీ రోజుల క్రితం బిజెపి సీనియర్ కార్యకర్త సదరుపెల్లి వెంకటేష్ అన్న సదరుపల్లి ఆంజనేయులు,అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబాన్ని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి, పరామర్శించి100 వంద కేజీల బియ్యాన్ని అందజేసి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిరుపేదలకు తనవంతు సహాయ సహకారాలు చేయడానికి ముందుంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సదర్ పల్లి వెంకటేష్,మారసాని సాయి,బొంగు మధు,పాలకుర్ల లింగస్వామి,సోమనబోయిన మహేష్,పాలకుర్ల సాయి తదితరులు పాల్గొన్నారు

## సాయి గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా గంగదారి సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నిక



ఆలేరు అక్టోబర్ 6 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని సాయి గూడెం ఇటీవల నూతన గ్రామపంచాయతీగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం నాడు సాయి గూడెం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఎన్నిక జరిగింది.ఎన్నికకు ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ మరియు మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం హాజరై గ్రామ శాఖ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు బీదని బాలరాజు పాల సంఘం అధ్యక్షుడు ఊదరి రాములు,పుట్ట పవన్, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ గ్రామ శాఖ ఎన్నికలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా గంగాదారి సుధీర్ కుమార్,ఉపాధ్యక్షులు ఇంజరాజు,ముదపాక శీను,సెక్రెటరీ జనరల్ ఎండి.అంజాద్,కార్యదర్శి కోశాధికారి చింతకాయల రవి,ప్రధాన కార్యదర్శి ఆలేటి కర్ణాకర్,గౌరవ సభ్యులు ఉదరి రాములు,ఆలేటి నరసింహులు ఎన్నికయ్యారు.అనంతరం బిఆర్ఎస్ మండల మరియు పట్టణ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తలందరూ సమిష్టిగా పార్టీ అభ్యున్నతికి పాల్పడాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

## అభయాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం



మిర్యాలగూడ అక్టోబర్ 6 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం బైపాస్ వై జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి గుడి కోసం జటావత్ రాము, మాదాసు హనుమయ్య, గోలి యాదగిరి గార్లు స్వచ్ఛందంగా రూ. 1,00,000 విరాళం అందించారు. వీరు మిర్యాలగూడ పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగంలో శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్ ద్వారా అనేక మంది సామాన్య, మధ్యతరగతి ప్రజలకు సొంత ఇంటి కలను నిజం చేసినవారు.ఈ సందర్భంగా గుడి కమిటీ అధ్యక్షుడు తిరునగర్ భార్గవ్ మాట్లాడుతూ, “దాతలపై హనుమాన్ కృప ఎప్పటికీ ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను” అని ఆయన అన్నారు. ఉదయ భాస్కర్ కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చౌటుప్పల్,అక్టోబర్ 6(నిజం చెపుతాం):

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు.చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పంతంగి గ్రామానికి చెందిన తుర్కపల్లి శంకరయ్య(65) చౌటుప్పల్ లో తన పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో పంతంగి గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై శనివారం సాయంత్రం సుమారు 5:00 గంటల సమయంలో వెళుతుండగా మార్గమధ్యంలో వలిగొండ క్రాస్ రోడ్డు దాటి పద్మావతి ఫంక్షన్ హాల్ సమీపంలోకి వచ్చేసరికి బెలోన కారు డ్రైవర్ తన యొక్క కారుని పక్కకు ఆపి కుడివైపు డోర్ ను అజాగ్రత్తగా,నిర్లక్ష్యంతో ఒకేసారి తీయడంతో అదే సమయంలో రోడ్డుపై వెలుతున్న ద్విచక్ర వాహనదారుడు తుర్కపల్లి శంకరయ్య యొక్క ద్విచక్ర వాహనం అట్టి డోర్ కు తగిలి రహదారిపై పడి గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ఈ సంఘటనపై చౌటుప్పల్ కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు

### నేత్రదానం, అవయవదానంపై అవగాహన కల్పించిన మాశెట్టి శ్రీనివాస్



మిర్యాలగూడ అక్టోబర్ 6 (నిజం న్యూస్)

దామరచర్ల మండల కేంద్రంలో వాసవి క్లబ్ వారు నిర్వహించిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో ప్రముఖ డైమండ్ ఐ బ్యాంకు చైర్మన్ మాశెట్టి (డైమండ్) శ్రీనివాస్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు నేత్రదానం, రక్తదానం, అవయవ దానం వంటి మహత్తర సేవలపై అవగాహన కల్పిస్తూ ముఖ్య వ్యాఖ్యలు చేశారు.“నేత్రదానం చేస్తే ఇద్దరికి చూపుని ప్రసాదించవచ్చు,” అని మాశెట్టి శ్రీనివాస్ గారు వివరించారు. “మనం చేసే నేత్రదానం ద్వారా చూడలేని వారి కళ్లలో వెలుగుని నింపే అవకాశం ఉంది. ఇది మనం తరం తరాలకు అందించే గొప్ప పుణ్యం. అలాగే అవయవదానం ద్వారా మన మరణానంతరం కూడా ఎవరికో జీవం ఇచ్చే సదావకాశం లభిస్తుంది,” అని ఆయన అన్నారు.నేత్రదానం, అవయవదానం ద్వారా సమాజానికి జరిగే ప్రయోజనాలు, భవిష్యత్ తరాలకు అది ఇచ్చే ప్రాముఖ్యతను ఆయన విపులంగా వివరించారు. “అవయవదానం చేయడం వలన మరొకరికి ప్రాణదానం ఇచ్చినట్లే. ఇది ఒక నిఖార్సైన సేవ,” అని శ్రీనివాస్ గారు చెప్పారు.మాశెట్టి శ్రీనివాస్ గారు సదా ప్రజలకు ఈ సదుద్దేశ సేవలకు సంబంధించిన సందేశాన్ని అందిస్తూ, వీటిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## సంఘమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ



ఆలేరు అక్టోబర్ 6 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని పటేల్ గూడెం గ్రామంలో సంఘమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్కూల్ పిల్లలకు టీ షర్ట్స్ ను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గవ్వల సంతోష్ కుమార్,భీమగాని సాయి కుమార్,మామిడాల సిద్ధులు,తాడూరి భానుచందర్,బీదని మల్లేష్,గ్రామ నాయకులు మామిడాల ఆంజనేయులు,బంద్రు జహంగీర్,కొంతం శ్రీనివాస్ రెడ్డి,గ్యార రమేష్,మామిడాల అశోక్,నల్ల సంపత్,జూకంటి మల్లేష్,తాడూరి గణేష్,కొండం మహిపాల్ రెడ్డి,గ్రామ యువకులు చేగూరి సాయి కుమార్,వెంటిక వినయ్,పోతు వినయ్,వెంటిక మణికంఠ,గ్యార ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల వేడుకలు ఆలయ కమిటీ ద్వారా దంపతుల సన్మానం



మిర్యాలగూడ అక్టోబర్ 6(నిజం న్యూస్)

యాదగిరి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడి నందు గ్రామ పెద్దలు ప్రతిరోజు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆ సందర్భంగా ఎనిమిది మంది దంపతులు పీటల మీద కూర్చున్న వేళ, ఆలయ కమిటీ వారు వారికి ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో కర్త బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంటా సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకట్ రెడ్డి గార్లు మాట్లాడుతూ, “యాదగిరి పల్లి గ్రామంలో 24 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడిలో నవరాత్రులు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో అమ్మవారు మహాకాళి, మహాలక్ష్మి, సరస్వతి రూపంలో త్రిమూర్తాత్మకంగా భక్తులకు ఆశీస్సులు అందిస్తున్నారు,” అని చెప్పారు.అలాగే వారు 24 సంవత్సరాల నుండి ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ గ్రామ ప్రజల సమైక్యంతో ముందుకు సాగుతోందని చెప్పారు. గ్రామ ప్రజలందరూ మనసా, వాచా, కర్మణా అమ్మవారిని సేవించి భక్తిశ్రద్ధలతో నవరాత్రుల పూజా కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి దండా ప్రభాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి బంటు విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి సైదిరెడ్డి, చేకూరి కోటేశ్వరరావు, వసుకుల గోపి, నగేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానించిన దంపతులు:

1. బంటు రామచంద్ర దంపతులు2. చందన బోయిన రమేష్ దంపతులు

3. గెండెల ఆంజనేయులు దంపతులు4. మందడి అర్జున్ రెడ్డి దంపతులు5. వర్ధ లింగయ్య దంపతులు6. శీలం దయాకర్ దంపతులు7. కన్నెకంటి నరసింహ చారి దంపతులు8. దుండిగాల శివ మెండే రవి దంపతులుఈ కార్యక్రమం గ్రామంలోని భక్తులందరిలో ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది.

## టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జోగు అంజయ్య నియామకం



వలిగొండ అక్టోబర్ 6 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని గొల్నేపల్లి గ్రామానికి చెందిన జోగు అంజయ్య ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జోగు అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞత తెలిపారు. ఉద్యమకారుల సమస్యలపై అహర్నిశలు పనిచేస్తానని అన్నారు.

### ధనవత్ హుష్య నాయక్ అకాల మృతి
### - 5,000/- రూపాయల సాయంతో సిద్దు యువసేన



మిర్యాలగూడ అక్టోబర్ 6 (నిజం న్యూస్)
దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీ గ్రామ పంచాయతీకి చెందిన ధనవత్ హుష్య నాయక్ గారు అనుకోకుండా మృత్యువాత పడడం గుండెను పిండేసిన సంఘటనగా మారింది. కుటుంబాన్ని ఎంతో దుఃఖంలో ముంచింది. ఈ సందర్భంలో సిద్దు యువసేన ఆధ్వర్యంలో రూ.5,000/- నజరానా అందించి, దహన సంస్కారాలకు సహాయం చేశారు.సిద్దు యువసేన సభ్యులు, పార్థివ దేహానికి పూలమాల వేసి గౌరవార్పణ చేసిన అనంతరం, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించారు. సిద్దు మాట్లాడుతూ, "ధనవత్ హుష్య నాయక్ గారి హఠాన్మరణం మాకెంతో విషాదాన్ని కలిగించింది. వారి ఆత్మకు శాంతి కలగాలని మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కష్టాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని పొందాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొని, వారి తరపున సంతాపం తెలిపారు. యావత్ గ్రామ ప్రజలు కలిసి హుష్య నాయక్ గారి కుటుంబానికి అండగా నిలిచారు.

## మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారీ మార్పులకు శ్రీకారం



మున్సిపాలిటీగా మారనున్న మునుగోడు నియోజకవర్గ కేంద్రం
ఒకే చోట అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలు
ఒకే చోట ప్రభుత్వ ఎడ్యుకేషన్ సంస్థలు, ఒకే చోట ఇంటిగ్రేటెడ్ మార్కెట్
.......మునుగోడు మండల నాయకులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు అక్టోబర్ 06 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ కేంద్రం లో భారీ మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈరోజు మునుగోడు మండల కేంద్రంలో పలు ప్రదేశాలను ఆయన పరిశీలించారు... ఆర్టీసీ బస్టాండ్ దాని ముందే ఉన్న అంగడి ప్రదేశం, పోలీస్ స్టేషన్ భవనం, మునుగోడు ఎస్సీ బాలుర వసతి గృహ భవనం,ఒకేచోట అన్ని ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఉండేలా వాటికి అవసరమయ్యే స్థలం అన్నింటినీ కాలినడకన తిరుగుతూ పరిశీలించారు... అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా మార్పులు చేయాలని, వెజ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కూడా ఒకే ప్రదేశంలో ఉండాలన్నారు... భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు జరగాలన్నారు.... డిగ్రీ ఇంటర్ పాలిటెక్నిక్ లాంటి కళాశాలలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసుకోవాలని తన ఆలోచనలను మండల నాయకులకు వివరించారు... నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మునుగోడు పట్టణన్ని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దాంట్లో భాగంగానే మునుగోడు నియోజకవర్గ కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేయడానికి వాటికి కావాల్సిన ప్రపోజల్స్ తొందరలోనే తెప్పించుకొని ప్రభుత్వం ద్వారా మున్సిపాలిటీ కేంద్రంగా ఏర్పాటు చేస్తానని తెలిపారు... మునుగోడు నియోజకవర్గాన్ని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలనే తన విజన్ ను మునుగోడు మండల ముఖ్య నాయకులకు వివరించడంతో గౌరవ శాసనసభ్యుల చిత్తశుద్ధికి హర్షం వ్యక్తం చేశారు మునుగోడు మండల నాయకులు...

## శ్రీ ఆందోల్ మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి



చౌటుప్పల్,అక్టోబర్6(నిజంచెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని దండమల్కాపురం గ్రామం నందు వేంచేసియున్న శ్రీ ఆందోల్ మైసమ్మ అమ్మవారిని ఆదివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు మరియు కార్యనిర్వహణ అధికారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్. మోహన్ బాబు మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకొని ఇప్పటి నుండే ముందస్తుగా వాహనదారులు వారి వాహనాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వాహన పూజలు గత సంవత్సరం కంటే ఎక్కువగా వచ్చునని అంచనా వేసి వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధ ఏర్పాట్లు చేస్తూన్నామని తెలిపారు.అంతేకాకుండా దేవాలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేస్తున్నామని తెలిపారు.

# ధరల నియంత్రణ ప్రభుత్వ కనీస బాధ్యత






**పెరిగిన ధరలతో, పండగ పూట పస్తులేనా?**

**పేద, మధ్యతరగతి ప్రజలకు తప్పని అప్పుల తిప్పలు.**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 06(నిజం చెపుతాం)
ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆందోళనలు చేసి,రోడ్ల పైకి వచ్చి ఉద్యమాలు చేపట్టిన పెద్దలే అధికారం లోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల అదుపు లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో అన్ని వర్గాల ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్ లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టిన వ్యాపారులు ఒక వ్యూహం ప్రకారం వస్తువుల కృత్రిమ కొరత సృష్టించి, ఇష్టానుసారం ధరలు పెంచుతూ లక్షలు గడిస్తున్నారు. ఏ వస్తువు ధర ఎప్పుడు పెరుగుతుందో, ఎప్పుడు తగ్గుతుందో అర్థం కావడం లేదు.గత మూడు నాలుగేళ్లుగా వరి ధాన్యం అధిక దిగుబడులు వచ్చాయి. నిల్వ చేద్దామంటే గిడ్డంగులు కూడా సరిపోవడం లేదు. కానీ ప్రస్తుతం బియ్యం ధర మునుపెన్నడూ లేని విధంగా కిలో బియ్యం అరవై రూపాయలకు చేరింది. ఒక్క బియ్యం మాత్రమే కాదు పప్పు దినుసులు,మిర్చి, వంటనూనె ల ధరలు ఆకాశాన్ని తాకాయి. పేద, మధ్యతరగతి, సామాన్యులు రాబోయే దసరా పండుగ సందర్భంగా కావాల్సిన సరుకులు కొని సంతోషంగా పండుగ జరుపుకోనే స్థితిలో లేరు.

ముడి, రిఫైండ్ వంటనూనె ల పై కేంద్రం దిగుమతి సుంకాన్ని ఒక్కసారిగా 20 శాతం వరకు పెంచడంతో వంటనూనెల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. పామోలిన్,సోయా, సన్ ఫ్లవర్, సహా వివిధ రకాల నూనె లపై ఈ భారం పడనుంది. వీటి ముడి నూనె లపై ఇప్పటివరకు సుంకం ఉండేది కాదు. ఇప్పుడు సుంకం ఏకంగా 20 శాతం విధించడం వల్ల పేద మధ్యతరగతి ప్రజలపై అధిక భారం పడనుంది. రాష్ట్రంలో ప్రస్తుతం వంటనూనె ధర లీటరుకు 20 నుండి 40 రూపాయలు పెరిగింది. అల్లం కిలో 100 నుండి -150కి, వెల్లుల్లి కిలో 300 నుండి -360, ఎండుమిర్చి కిలో 200 నుండి 240కి, కందిపప్పు కిలో 150 నుండి 175 కి, మినపప్పు కిలో 135 కు చేరింది. అలాగే పెసరపప్పు కిలోకు 30 రూపాయలు, ఉల్లిపాయలు కిలో 60 రూపాయలకు చేరింది. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు జన జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి.

**పెరిగే ధరలను నియంత్రించాలి**

రోజు రోజుకు పెరిగి పోతున్న నిత్యావసర వస్తువుల ధరల ప్రభావం

బడుగు,పేద వర్గాల ప్రజలే కాదు మధ్యతరగతి ప్రజలకు కూడా భారం కానుంది. వ్యవసాయ మార్కెట్ పాలకులు, సివిల్ సప్లయ్,తూనికలు కొలతల శాఖ అధికారులు స్పందించి పెరిగే ధరలను అదుపు చేయాలి.నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ పద్ధతులను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలి. పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉండాలి. కృత్రిమ కొరతను సృష్టించే,వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కల్తీకి పాల్పడే వ్యాపారులపై ఉక్కు పాదం మోపాలి.

## పెట్రోల్,డీజిల్ రిటైల్ ధరలు,నిత్యావసర సరుకుల ధరలు వెంటనే తగ్గించాలి..

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 06(నిజం చెపుతాం)
పెట్రోల్,డీజిల్ రిటైల్ ధరలను,నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామంలో 14వ మహాసభ సమావేశంలో
ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు పెరిగిన ధరలతో విలవిలలాడుతుంటే, ప్రధానమంత్రి మోడీ పాలన గాలికి వదిలేసి విదేశీ పర్యటనలు, విద్వేష ప్రసంగాలతో బిజీగా గడుపుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు తగ్గిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ రిటైల్ ధరలు తగ్గించడం లేదని,ఆయిల్ కంపెనీలు కోట్ల రూపాయల లాభాలు దండుకునేలాగా కేంద్ర ప్రభుత్వం కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. డీజిల్, పెట్రోల్ ధరల వలన కూరగాయలు, ఆహారధాన్యాలు,ఇతర నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి పండుగ రోజుల్లో కూడా ప్రజలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై బిజెపి భారాలు వేయడం దారుణమని విమర్శించారు. ప్రజా వ్యతిరేక బిజెపి విధానాలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైపల్యం చెందిదని, నిరుద్యోగం, పేదరికం తీవ్రంగా పెరిగిపోతున్నాయని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకి కట్టబెట్టే విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని,ఇది అత్యంత దుర్మార్గమని విమర్శించారు. గ్రామ సమస్యలు రహీంఖాపేట్ నుండి నర్సాపురం వరకు డబల్ రోడ్డు,కూరెళ్ల నుండి రాఘవపురం మధ్యలో మూసి వాగుపై నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. భీమ లింగం కాల్వ మూసి నీళ్లు బదులు గోదావరి నీళ్లు రావాలి. 14వ మహాసభ మరి పల్లి మల్లయ్య అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నుకున్నారు, కార్యదర్శిగా తుమ్మలగూడెం యాదయ్య,సహాయ కార్యదర్శిగా జక్కుల రమేష్,కమిటీ సభ్యులు బండ బీరయ్య, అవనగంటి సోమయ్య, నిమ్మల గోటి మల్లయ్య, కన్నబోయిన అంజయ్య, కూరెళ్ళ నాగయ్య, అవనగంటి యాదయ్య, కన్నబోయిన మల్లయ్య, మహిళా సంఘం పొన్నం అండమ్మ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం,పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు ,మారుపాక యాదయ్య, ఎన్.మల్లయ్య, భాషా బోయిన ఐలయ్య, మారుపాక సత్తయ్య, వేముల రాజమ్మ, బండ నరసమ్మ,జింకల బిక్షం, బి.నరసయ్య,చంద్రయ్య, శివయ్య,రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్ట్ ద్వారానే ఆలేరు కు గోదావరి జలాలు: ఇంజ నరేష్



విప్ బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే కరువు నేలకు సాగునీరు తాగునీరు
రాజపేట,అక్టోబర్ 6(నిజంచెపుతాం)కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టుల వల్లనే ఆలేరు నియోజకవర్గని కి గోదావరి నీళ్లు వస్తున్నాయని రాజపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్ అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గోదావరి జలాలు పొట్టి మరి వాగు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు ఒక కళ అని కెసిఆర్ హయాంలో తాగునీరు కు సాగునీరు కు ఏనాడు నోచుకోలేదని కాంగ్రెస్ హయాంలో ఆలేరు నియోజకవర్గం శ్రీరామ్ సాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టుల నుండి గంధ మల్ల కు తపాస్ పల్లి ప్రాజెక్ట్ కు గోదావరి జలాలు వస్తున్నాయని. దీని ద్వారా యాదగిరిగుట్ట రాజాపేట ఆలేరు మండలాలు సస్యశ్యామలం అవుతాయన్నారు.చెరువులు కుంటలు నీటితో జలకల సంతరించుకున్నయని.నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలం సస్యశ్యామలం అవుతున్నాయని,ఇది కాంగ్రెస్ పార్టీ ఘనత అని తెలంగాణ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రమ ఫలితంగానే ఆలేరు నియోజకవర్గానికి తాగునీరు సాగు నీరు వస్తున్నయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తప్పుడు ఆరోపణలుచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలరాజు గౌడ్,ఓబీసీ అధ్యక్షులు బొంతు సుధాకర్, కళ్లెం పాడు, ఇంజ శ్రీరాములు,బైర పాండు,ఇంజ రాజు, శాగ నవీన్,ఇంజ చీంటు,ఇంజ బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరు మండల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మోటకొండూరు: అక్టోబరు 06(నిజం చెపుతాం)
యాదగిరి గుట్ట పట్టణ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న గారి నివాసంలో మోటకొండూరు మండలానికి లబ్ధిదారులు బుగ్గ సిద్ధార్థ,వస్పరి బీరయ్యలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే గారి చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్,వంగపల్లి మహేందర్,మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షులు బోయిని జాన్సీ,మండల అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ఎలినినేటి జంగా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టు వల్లనే ఆలేరు నియోజకవర్గకి నీళ్లు వచ్చాయి : ఏ ఎం సి చేర్మన్.



తుర్కపల్లి, అక్టోబర్ 06(నిజం చెపుతాం) :
కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన శ్రీరామ్ సాగర్ , బెల్లంపల్లి ప్రాజెక్టు ల వల్లనే గోదావరి జలాలు వస్తున్నాయని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టు వల్లనే ఆలేరు నియోజకవర్గం నీళ్లు వచ్చాయని, ఈ విషయాన్ని మరచిపోయి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కాంగ్రెస్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గానికి గోదావరి నీళ్లు తేవడానికి చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ ,యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేష్, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోత్తు సుధాకర్, నాయకులు తుమ్మల తిరుపతిరెడ్డి, కొండం సత్తిరెడ్డి, తాడికొండ రాజు, నవీన్ నాయక్, ఉచితపు ఆంజనేయులు, పాల్గొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేసిన అడిషనల్ డి ఆర్ డి ఓ.




తుర్కపల్లి, అక్టోబర్ 06(నిజం చెపుతాం ) :
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 14వ సామాజిక తనిఖీలో భాగంగా మోతిరాం తండా ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు అడిషనల్ డిఆర్డిఓ గుర్రం సురేష్ తెలిపారు. 14వ సామాజిక తనిఖీలు భాగంగా ఈసీకి 1414 రూపాయలు, టి ఏ లకు 13,636 రూపాయలు, పంచాయతీ కార్యదర్శులకు 1,17,600 రూపాయలు, కంప్యూటర్ ఆపరేటర్ కు 7483 రూపాయలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 1,2 9,3 94 రూపాయలు రికవరీ కి ఆదేశించినట్లు తెలిపారు ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ లింగంపల్లి నరసయ్య పాల్గొన్నారు.

## వృద్ధురాలి వైద్య ఖర్చులకి జెల్ల పరమేష్ గౌడ్ ఆర్థిక సాయం



రాజాపేట,అక్టోబర్ 6(నిజంచెపుతాం)
రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన పుట్ట సత్తెమ్మ కు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ యువసేన సభ్యులు 5000 రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు కర్ణాకర్ ప్రసాద్, భాస్కర్, నగేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు ప్రజలు జెల్ల పరమేష్ యువసేన ను ప్రత్యేకంగా అభినందించారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు



మిర్యాలగూడ అక్టోబర్ 6 (నిజం న్యూస్)
మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ లో ఈరోజు ఘనంగా జరిగిన దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ ఆర్ తన సతీమణి బత్తుల మాధవి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిర్యాలగూడ ప్రాంతంలో ఈ ఉత్సవాలు భక్తిపారవశ్యంలో కొనసాగుతుండగా, లక్ష్మారెడ్డి దంపతులు అమ్మవారిని ప్రార్థిస్తూ, స్థానిక భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచారు. ఉత్సవాల అనంతరం, భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా నూకల వేణుగోపాల్ రెడ్డి కూడా పాల్గొని భక్తులకు సేవలు అందించారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గారు, "నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలి, వారి కష్టాలు తొలగి, ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ శాంతి, అభివృద్ధి పొంది, మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడాలని లక్ష్మారెడ్డి ఆశయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్, వివిధ సంఘాల నాయకులు హాజరై, ఉత్సవాలను విజయవంతం చేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్,అక్టోబర్ 6(నిజం చెపుతాం):
చౌటుప్పల్ మండల కేంద్రంలోని విశాలభారతి హై స్కూల్ 2001-02 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగం గా స్కూల్ కరెస్పాండంట్ కందుల మల్లారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన విద్యను అభ్యశించడం ఎంతో శ్రేషస్కారంఅన్నారు. మరియు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం చేయడం చాలా సంతోషకారం అని వాక్యాణించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ తో పాటు ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

1

శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన దుర్గామాత పూజలు జరిపిన బిట్టు నాగేశ్వరరావు స్వాతి

పెన్ పహాడ్ అక్టోబర్ 6 నిజం చెప్తాం:

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కనకదుర్గ దేవాలయంలో శరన్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా ప్రత్యేక అలంకరణలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు కార్యక్రమంలో భాగంగా ధూపహాడ్ గ్రామములో దుర్గ భవాని ఆలయంలో దుర్గా భవాని ఉత్సవ విగ్రహానికి అర్చకులు, వేద పండితులు దుర్వేది శాస్త్రి దేవాలయ నిర్మాణ కర్త మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ధర్మపత్ని స్వాతి ప్రత్యేక పూజలు జరిపి అమ్మవారికి కుంకుమార్చన జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కీత సరోజనమ్మ, చెరుకుపల్లి ధనలక్ష్మి, సావిత్రమ్మ, మారం జ్యోతి, గోకని రాంబాయమ్మ, మల్లెపల్లి లింగమ్మ, రామినేని పుష్పమ్మ, ఎరకలి అన్నపూర్ణ, గోపగాని విజయలక్ష్మి, పబ్బతి శ్రీదేవి, నిమ్మల పావని, బిట్టు ధనమ్మ, మల్లేపల్లి సరోజినమ్మ, మసనం పద్మ, నాగమ్మ, పిన్నమనేని విజయలక్ష్మి, కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు..

## అనాజిపురంలో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



పెన్ పహాడ్ అక్టోబర్ 6 నిజం చెపుతాం:
మండల పరిధిలో అనాజిపురం గ్రామంలోని దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు ఇట్టి అన్నదాన కార్యక్రమానికి (సూర్యాపేటలోని అన్ను స్పీచ్ %డ% హియరింగ్ సెంటర్) వారు డాక్టర్ ఎన్ సాంబశివరెడ్డి బ్రదర్స్,50 వేల రూపాయలు అన్నదాన కార్యక్రమానికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మాలాధారణ స్వాములు భారీగా పాల్గొన్నారు...

## ఉపాధ్యాయ ఉద్యోగ విరమణ సన్మానం



పెన్ పహాడ్ అక్టోబర్ 6 నిజం చెపుతాం:
మండల పరిధిలో అన్నారం గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు యగ్గడి వెంకటేశ్వర్లు పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని హాజరైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్య నైపుణ్యంతో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను విద్యాబుద్ధులు నేర్పి ఉన్నంత స్థాయికి చేర్పుతారని వారి సేవలు ఎప్పటికీ మరువలేని అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కాంగ్రెస్ నాయకులు కేకే వెంకన్న పాల్గొన్నారు..

## భవాని నగర్ లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు.
కోదాడ, అక్టోబర్ 06(నిజం చెపుతాం)
స్థానిక 19వ వార్డులో భవాని నగర్ గణేష్ టెంపుల్ వద్ద గుడి చైర్మన్ తుమ్మలపల్లి అజంతా భాస్కర్ ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మండపం వద్ద మహిళలు కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు .అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంతో భక్తులను ఆకట్టుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈరోజు పూజ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు కాసాని కళ్యాణి మల్లికార్జున్ రావు, కుమార్తె లలితా శ్రీ (డాలి) చంద్రహాస్,కమిటీ సభ్యులు అన్నారి నర్సిరెడ్డి, ధారావత్ హాజీయ నాయక్, సీతారామారావు, చెంచు రామయ్య ,గాయం వెంకటరెడ్డి, జెట్టి రామిరెడ్డి, వేనెపల్లి ప్రసాద్ రావు, అనంతుల రాము, కుంకుమ పూజలో పాల్గొన్న వాసవి వనిత సభ్యులు స్ఫూర్తి కిట్టి సభ్యులు పబ్బా గీతా దేవి, తుడుపునూరి మంజుల, కొండూరు మాధవి, బుగ్గారపు రేఖా రాణి, శివకోటి రజిత, కందిబండ విజయలక్ష్మి ,చారు గండ్ల ప్రవీణ, రణబోతు చైతన్య, బ్రాహ్మణపల్లి భార్గవి ,గుడు గుంట్ల రోజా, కిలారు సీత, విశ్వ జ్యోతి ,శేషు కుమారి, సూర్య కళ ,సరిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లాలో డి.జెల వినియోగం పై నిషేధం...

ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలక్టర్.
ఉత్తర్వులు అమలు చేస్తాం. నిభందనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.
సూర్యాపేట జిల్లా ఇంచార్జీ ఎస్పి శరత్ చంద్ర పవార్.
సూర్యాపేట టౌన్ అక్టోబర్ 6 నిజం చెపుతాం:
జిల్లా పరిధిలో ఈ నెల 14 వరకు డీజే లు నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డీజే లతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం విధిస్తూన్నట్లు జిల్లా ఇంచార్జీ ఎస్పి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక శబ్దాల కారణంగా మానవ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదిక శబ్దం కలిగించే డిజే లను వినియోగించరాదని అన్నారు. జిల్లాలో కలెక్టర్ ఉత్తర్వులను అమలు చేసి డీజే ల వినియోగం లేకుండా చేస్తామని, బహిరంగ ప్రదేశాల్లో డీజే అధిక శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామని అదనపు ఎస్పి నాగేశ్వరరావు అన్నారు. ఈ నిషేధ ఉత్తర్వులను చట్టాన్ని ఉల్లంఘించి, ఎవరైనా వినియోగిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



హుజూర్ నగర్ అక్టోబర్ 6 నిజం చెపుతాం
ఉత్సవాల్లో భాగంగా ఈరోజు నాలుగవ రోజు స్థానిక స్వయంభు కనకదుర్గ అమ్మవారి దేవాలయం నందు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి అలంకారంలో ఈరోజు అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు ఉదయాన్నే మహిళా భక్తులచే కుంకుమ పూజ విశేష హారతులు అన్నమయ్య భజన మండలి వారిచే భక్తి భజన సంకీర్తన వైభవంగా జరిగింది ఈ రోజున శ్రీ కనకదుర్గ అమ్మవారు పక్షం తిథులను అవతరించి పంచదశాక్షరి మంత్రానికి అధిష్టాన దేవతగా కాలచక్రాన్ని నియంత్రించే శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చినారు అష్టదిక్పాలకులను నవగ్రహాలను శక్తి సవన్మితం చేసే ఉపాసన కలగచేయటమే దేవి అలంకరణలోని ఆంతర్యమని ఈరోజు ఇట్టి దేవిని దర్శిస్తే ఆత్మశక్తిని కలగజేస్తుందని ఆలయ ప్రధాన పూజారి రంగబట్టా చార్యులు తెలిపినారు గుడిసేవానంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ లక్ష్మీపార్వతి దంపతులు కోట రాము శంబులింగం జన మంచి శ్రీనివాస శర్మ కళ్యాణి బోనాల శ్రీనివాస్ చంద్రకళ మాశెట్టి కృష్ణయ్య దంపతులు బాచిమంచి కొండయ్య అనంతలక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు

## అనాజిపురంలో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



పెన్ పహాడ్ అక్టోబర్ 6 నిజం చెపుతాం:
మండల పరిధిలో అనాజిపురం గ్రామంలోని దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొన్నారు ఇట్టి అన్నదాన కార్యక్రమానికి (సూర్యాపేటలోని అన్ను స్పీచ్ %డ% హియరింగ్ సెంటర్) వారు డాక్టర్ ఎన్ సాంబశివరెడ్డి బ్రదర్స్,50 వేల రూపాయలు అన్నదాన కార్యక్రమానికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానముల కన్నా అన్నదానం మహా గొప్పదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మాలాధారణ స్వాములు భారీగా పాల్గొన్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక



## కోదాడ లో ఘనంగా ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం



వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి-
రోజురోజుకు కుటుంబ వ్యవస్థ దిగజారుతుండడం బాధాకరం.
కోదాడ, అక్టోబర్ 06(నిజం చెపుతాం)

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ను పురస్కరించుకొని కోదాడ పట్టణంలో స్థానిక పెన్షనర్స్ భవనంలో వయోవృద్ధుల సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు గడ్డం నరసయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య పాల్గొని మాట్లాడారు. రోజురోజుకు కుటుంబ వ్యవస్థ, విలువలు దిగజారుతుండడం చాలా బాధాకరం అన్నారు. దేశ జనాభాలో 11 శాతం ఉన్న వయోవృద్ధుల సంక్షేమాన్ని చూసుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని తెలిపారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయన్నారు. తాము గత ఎన్నో ఏళ్ల నుంచి ఇతర రాష్ట్రాల మాదిరిగా వయోవృద్ధులకు ఆర్టీసీ ప్రయాణంలో రాయితీ కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదన్నారు. తమ సమస్యల పరిష్కారానికై మంత్రివర్గంలో ప్రత్యేక శాఖ ఉండాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో వృద్ధాశ్రమాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా 15 మంది వయో వృద్ధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు గడ్డం నరసయ్య, జిల్లా అధ్యక్షులు బొల్లురాంబాబు,విద్యాసాగర్ రావు,వేనేపల్లి శ్రీనివాసరావు,పందిరి రఘువర ప్రసాద్,పొట్ట జగన్మోహన్ రావు, భ్రమరాంబా, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మా వీధి దారిని శుభ్రం చేసి మాకు రోడ్డు వెయ్యండి:ఎస్టీ కాలనీ వాసుల ఆవేదన



నిజం న్యూస్ (అనపర్తి నియోజకవర్గం)అక్టోబర్ 6:అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం, రంగంపేట సమితి గ్రామంలో, గ్రామ శివారు నివసిస్తున్న గ్రామ నివాసులు తమ వీధిని శుభ్రం చేసి రోడ్డు వెయ్యాలని కోరుకుంటున్నారు. తుప్పలు గుంపులు, గుంపులుగా పెరిగి, పాములు, విషకీటకాలు సంహారిస్తున్నాయని ఇంట్లో నుండి భయటికి రావాలంటే భయం భయంగా ఉందని నిజం న్యూస్ ప్రతినిధి వద్ద పేర్కొన్నారు. అధికారులకి ఎన్ని సార్లు విన్నపాలు చేసిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు. అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, మా వ్యధను పట్టించు కొని, కులాలకు అతీతంగా, మా వీధి రోడ్డు సమస్యను, దయవుంచి తుప్పలతో మా వీధిని శుభ్రం చేయించి రోడ్డు వేయించాలని కోరుకుంటున్నామని శివారు గ్రామ ఎస్టీ కుటుంబాల గ్రామస్తులు ఎమ్మెల్యే నల్లమిల్లి కి విన్నవించు కొంటున్నారు.

## అవినీతి అక్రమాలతో జిల్లాలో నడుస్తున్న నెలవారి ప్రభుత్వ బియ్యం పంపిణి వ్యవస్థ



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: ఉభయ గోదావరి జిల్లాల్లో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకి అత్యంత ప్రతిష్టాత్మకంగా పంపిణి చేసే బియ్యం, అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని సమస్యలు పరిస్కారదిశగా కాకినాడ జిల్లాలో ఒక మాజీ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రామాలను ఆధారాలతో బట్టబయలు చేసినా, ఇంకా అక్రమ వ్యాపారం కొంతమంది కనుసన్నల్లో సాగు తున్నప్పటికీ, నూతన ప్రభుత్వం ప్రక్షాళన దిశగా అధికారులను, మార్చి నప్పటికీ, అటు ఎంఎస్ఓ, ఇటు రెవెన్యూ అధికారుల తీరు మారట్లేదు. తూర్పుగోదావరి జిల్లా, బిక్కవోలు మండలంలో డీలర్ లదే ఇష్ట రాజ్యంగా మారింది. "వాళ్ళు చెపిందే వేదం- చేసిందే దర్మం" అన్న చందాన ప్రవర్తిస్తూ, అధికారులకు నెల నెల మాములు తీసుకుంటున్నారని విమర్శలు వెళు వెత్తుతున్నాయి. చర్యలు చేపట్ట వలసిన సంబంధిత ఎంఆర్ఓ, ఎంఎస్ఓ శాఖల అధికారులు, బిక్కవోలు మండలం లో రేషన్ డీలర్ యండియు (మొబైల్ డిస్పనింగ్ యూనిట్ ) కి రోజు వారి సరుకు లు ఇచ్చే విధానం బియ్యం బస్తాలు తూకం విషయంలో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని విశ్వసనీయ సమాచారం. తూకంలో 50 కేజీ లకి సంచి వెయిట్ కలిసేలా గిన్నెలు డ్రింక్ బాటిల్స్ పెట్టి ఈపాస్ లో స్టాక్ ఎక్కిస్తుంటే ఆ గ్రామం లో విఆర్ఓ, విఆర్ఏ లు దగ్గరుండి చూడవలసిన ఉండగా, రెవెన్యూ వ్యవస్థ మొత్తం "మామూళ్ళ మత్తులో" జోగుతూ నిద్రా వస్తాలో జోగుతున్నారని స్థానిక మండల ప్రజలు తెలుపుతున్నారు. కనీసం మండల ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ఆఫీస్ లోనే ఉండి రెవిన్యూ వ్యవస్థను బ్రష్ట పట్టిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. బిక్కవోలు మండలం లో ఉన్న రేషన్ డీలర్ సమాక్య చోద్యం చూస్తుందా అంటూ స్థానిక ప్రజలు సమస్యలు వెలిబుచ్చుతున్నారు. బిక్కవోలు మండలంలో రేషన్ డీలర్స్ యండియు లతో చేతులు కలిపి ప్రజలు కి చేరవలసిన బియ్యం బ్లాక్ మార్కెట్ లో వెళు తున్నాయి. ప్రజల వద్ద కేజీ 15రూపాయలు కి కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్ లో 22 రూపాయలు అమ్ముకుంటున్నారన్న, విషయం భహిరంగ రహస్యమే, ఇంత జరగుతున్న బిక్కవోలు మండలం లో రెవిన్యూ అధికారులు మాత్రం రేషన్ డీలర్ లు ఇచ్చే మాములుకి కర్ముర్తికి కొమ్ము కాస్తున్నారు. రెవిన్యూ వేవస్థను తప్పు దారి పట్టిస్తున్నారు. ఇప్పటి కన్నా జిల్లా స్థాయి అధికారులు, నిజాన్ని నిర్భయంగా తెలిపే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, దీనిపై స్పందిస్తారో, లేదో వేచి చూడాలి.

## దస్త్రాల దోబూచులాట తో ప్రత్యేక పాలన తగదు



......ప్రభుత్వానికి లేఖ వ్రాయాలని
డిపిఓ కు గ్రామసభలో వినతి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: కాకినాడలో ఏడేళ్ల క్రిందట వాకలపూడి, వలస పాకల రమణయ్య పేట, ఇంద్రపాలెం, చీడిగ, తూరంగి అర్బన్ గ్రామాలను గ్రామీణాభివృద్ధి శాఖ నుండి వేరు చేసి, కాకినాడ కార్పోరేషన్ లో విలీనం చేస్తూ మున్సిపల్ పట్టణాభివృద్ధి సంస్థకు అప్పగిస్తూ ప్రభుత్వ గెజిట్ గవర్నర్ ఆర్డినెన్సుతో అప్పటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు తెదేపా ప్రభుత్వం చర్యలు వహించినప్పటికీ, స్వాధీనం చేసుకున్న గ్రామ దస్త్రాలను కార్పోరేషన్ నుండి ప్రభుత్వ ఆదేశాలు లేకుండా, అప్పటి జిల్లా కలెక్టర్ నీతూ కుమారి ప్రసాద్ వ్యక్తిగత ఆమోదంతో వెనక్కి తీసుకు వెళ్ళడం వలన విలీనం తంతు "దేవుడు వర మిచ్చినా పూజారి" మోకాలడ్డిన చందంగా త్రిశంకు స్వర్గంగా తయారయ్యిందని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. వాకలపూడి పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి ఆదేశాలతో నిర్వహించిన గ్రామసభలో కార్యనిర్వహణ అధికారి పాండురంగారావుకి పౌరసంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు వినతి పత్రం అందించారు. విలీనం ప్రక్రియను త్రిశంకు స్వర్గం చేయడం వలన కాకినాడ కార్పోరేషన్ ఎన్నికలు జరగక రెండేళ్ల నుండి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాక రూ.20 కోట్లు విలీన గ్రామాలకు ఏడేళ్లుగా రూ.100 కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. కేవలం ఇంటిపన్ను ఆదాయం తప్ప ప్రభుత్వనిధులు దక్కడం లేదన్నారు. గత విలీనాన్ని సక్రమంగా చేయక పోవడం వలన 2010 నుండి 2017 వరకు నగరానికి గతంలో ఏడేళ్ళు ఎన్నికలు జరగని దుస్థితి ఎదురయ్యిందన్నారు. అయిదున్నర లక్షల జనాభాకు పెరిగిన విలీన ప్రక్రియ అర్థాంతరం కావడం వలన స్థానిక ఎన్నికలు జరగక ప్రభుత్వ నిధులు అందక ప్రగతి తిరోగమనమయ్యిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి కైనా జాప్యం లేకుండా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి విలీన గ్రామాల దస్త్రాలు కార్పోరేషన్ కు అప్పగించాలని ఆయన కోరారు. సంఘం కో. కన్వీనర్ చింతపల్లి అజయ్ కుమార్ మేడి శెట్టి వేంకటరమణ, సరగడ రాంబాబు రెడ్డి,పులి స్వామి, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోడరన్ జూనియర్ కాలేజీ అకాడమిక్ ప్రోగ్రెస్ బ్రోచర్స్ విడుదల

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 6
నిజం చెపుతాం న్యూస్...



మోడరన్ విద్యాసంస్థలఅకడమిక్ ఇయర్ ప్రోగ్రెస్ కి సంబంధించిన బ్రోచర్ ని ఆదివారం విడుదల చేసారు. ప్రముఖ కెమిస్ట్రీ అధ్యాపకులు, మోడరన్ జూనియర్ కాలేజీ నందు జేఈఈ, నీట్ విద్యార్థులకు గెస్ట్ లెక్చరర్ గా క్లాసులు బోధిస్తున్న సి. హెచ్. శాస్త్రి చేతుల మీదుగా బ్రోచర్స్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థలు అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థులతో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు తీసుకునివచ్చేలా అకాడమిక్ ప్లాన్ సిద్ధం చేసుకోని,ఆ యాక్షన్ ప్లాన్ ను ప్రణాళిక బద్ధంగా నిర్వహించడమే తమ విజయానికి కారణం అన్నారు. ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం అకాడమిక్ మార్క్స్ తో పాటు వివిధ ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలలో స్టేట్ లెవెల్ ర్యాంక్ లు సాధిస్తూ మోడరన్ ముందడుగు వేయడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మాథ్స్ ఫ్యాకల్టీ జి. సతీష్, మోడరన్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామలో పర్యటించిన మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 6..నిజం చెపుతాం న్యూస్...

మ న గ్రా మం బి మ న సు భా ష్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో పర్యటించారు .

ఈ సందర్భంగా మంత్రి, స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ...ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని దర్శించుకున్న అమలాపురం డిఆర్ఓ



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు దంపతులు ఆదివారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకస్వాములు ఆయనకు వేద ఆశీర్వచనం చేసి, శేష వస్త్రాలతో సత్కరించి, తీర్ధ ప్రసాదాలు అందజేసారు.

## తమ్ముడిని నరికి చంపిన అన్న



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పి. మల్లవరంలో దారుణం చోటు చేసుకుంది. తమ్ముడిని అన్న కత్తితో నరికి చంపాడు. ఆస్తి, కుటుంబ కలహాల నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందని సమాచారం. కోరంగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## లలిత త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 6.. నిజం చెపుతాం న్యూస్.

బిక్కవోలు మండలం మెళ్లూరులో శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి కార్యక్రమాలలో భాగంగా ఆదివారం దుర్గామాత లలిత త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు కమిటీ చైర్మన్ గంగుమళ్ళ శ్రీనివాస్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఆలయ అర్చకులు శంకర శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రతీ రోజు అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరణ చేస్తున్న శంకర శాస్త్రిని ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.

## విలీనం దస్త్రాల ప్రక్రియపై జోక్యం వహించాలి



.....తూరంగి ఇవో జోగా రమణమ్మకు పౌర వినతి పత్రం అందచేత

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: గ్రామాల విలీనం ప్రక్రియలో నిలిచిపోయిన సాంకేతిక సమస్యలను కోర్టు కేసులను తొలగించి కాకినాడలో విలీనం చేసే నిర్వహణకు, ప్రభుత్వ జోక్యం వహించాలని ఇందుకు పంచాయతీ అధికారి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. ఆదివారం సాయంత్రం తూరంగి పంచాయితీ కార్యాలయంలో కార్య నిర్వహణాధికారి జోగా రమణమ్మకు పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు వినతిపత్రం అందజేశారు. 2010 నుండి 17 వరకు కోర్టు కేసులు 2024 వరకు దస్త్రాల ను వెనక్కి తీసుకు వచ్చిన కారణంతో విలీనం ప్రక్రియ నిలిచి పోయిందన్నారు. విలీన జాప్యం వలన గతంలో ఏడేళు ్ళ ప్రస్తుతం రెండేళ్లుగా ఎన్నికలు లేని దురవస్థ కాకినాడకు ఏర్పడిందన్నారు. గ్రామాలకు 13ఏళ్లుగా ఎన్నికలు లేక ప్రభుత్వ నిధులు రాక పౌర సౌకర్యాలు లభించడం లేదన్నారు. స్థానిక పాలన లేకుండా ప్రత్యేక అధికారుల పాలన తో కాకినాడ నగరం తూరంగి, ఇంద్రపాలెం చీడిగ వలసపాకల వాకలపూడి రమణయ్య పేట ఎన్నికలు లేకుండా, అభివృద్ధి నిధులు రాకుండా తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నాయన్నారు. కాకినాడ కార్పోరేషన్ కు గత రెండేళ్లలో ఆర్థిక సంఘంనిధులు రూ.20 కోట్లు రాలేదన్నారు. విలీన గ్రామాలకు ఎన్ని కలు లేకపోవడం వలన రూ.140కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కుటుపడ్డాయన్నారు. ప్రభుత్వానికి నివేదిక పంపి విలీనంలో నెల కొన్న ప్రతిష్టంభన వెతలు తొలగించాలని లేఖలో దూసర్లపూడి కోరారు.

## కట్టా శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా సంఘ నాయకులు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 6..
నిజం చెపుతాం న్యూస్.



రామచంద్రపురం స్థానిక గుబ్బల వారి పేటకు చెందిన కట్టా శ్రీరాములు గ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గత మంగళవారం కన్నుమూసారు. ఆయన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బీసీ సంక్షేమ శాఖ హాస్టల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా, అనేక హాస్టల్లో వార్డెన్ గా మరియు రామచంద్రపురం బీసీ సంఘ అధ్యక్షులుగా పనిచేశారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద వర్గాల విద్యార్థుల కోసం రామచంద్రపురం లో 2007- 2008 సంవత్సరంలో జరిగిన ఫీజు రియంబర్స్మెంట్ ఉద్యమంలో క్రియాశీల పాత్ర వహించారని. వెల్లగ్రామంలో ఇళ్ల స్థలాలు పోరాటం పాల్గొన్నారని, అనేక ఉద్యమాల్లో ప్రజాసంఘాల నాయకులుతో పాటు పాల్గొన్నారని, ఆయన లేని లోటు తీర్చలేమని పి .డి.ఎస్ .యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్దు, అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. భీమశంకరం, పివైఎల్ జిల్లా నాయకులు అంబటి కృష్ణ, కార్మిక సంఘం నాయకులు చింత రాజారెడ్డి పీ.డి.ఎస్.యు నాయకులు కే. నవీన్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు

## వెంకటరమణ కు గాంధీ శాంతి సేవారత్న అవార్డు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రంగంపేట మండలం, వడిశలేరు గ్రామానికి చెందిన కుందేటి వెంకటరమణకు, మహాత్మా గాంధీ శాంతి సేవారత్న అవార్డు లభించింది. శనివారం రాత్రి అంతర్జాతీయ గుర్తింపు పొందిన "మనం ఫౌండేషన్" ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన హైదరాబాద్ కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్ లో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో భాగంగా మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మనం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చక్రవర్తి, నిజాం యూనివర్సిటీ ప్రొఫెసర్ భవాని శంకర్ ప్రముఖుల చేతుల మీదుగా "మహాత్మా గాంధీ శాంతి సేవా రత్న" అవార్డును వెంకటరమణ అందుకున్నారు. అయ్యంకి సురేష్ బాబు ఆధ్వర్యంలో భారతీయ సంవిధానం 1950, భారతీయ శిక్షాస్మృతి 1860 సమాచార హక్కు చట్టం 2005 వంటి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించినందుకు, మంచి జర్నలిస్టుగా, వివిధ రంగాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు విశేష సేవలు అందించినందుకు ఈ పురస్కారం లభించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. అనంతరం వెంకటరమణను శాలువ కప్పి ఘనంగా సత్కరించి ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు పెంటగట్ల మణికుమార్, యాంకర్ అర్చన, కాళ్ళూరి కృష్ణమోహన్, లోక మల్లికార్జున్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, వివిధ రకాల ఫౌండేషన్ల వ్యవస్థాపకులు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వరద బాధితుల బ్యాంక్ ఖాతాల్లో పొరపాట్లు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6:రాష్ట్రంలో వరద బాధితుల బ్యాంక్ ఖాతాల్లో పొరపాట్లను అధికారులు గుర్తించారు. వీరిలో 21,768 మందిబ్యాంక్ ఖాతాల్లో పొరపాట్లు ఉన్నట్లు తెలిపారు. సరిచేసిన తర్వాత వారి ఖాతాల్లో వరద సాయం జమ చేస్తామని వెల్లడించారు. సోమవారం సాయంత్రానికి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొన్నారు.

# డ్వాక్రా మహిళలకు 'స్ఫూర్తి' పథకంలో రాష్ట్ర ప్రభుత్వం చేయూత




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: ఏపీలో రైతులు, చేతివృత్తి దారులకు అండగా నిలుస్తూ కేంద్ర ప్రభుత్వ 'స్ఫూర్తి' పథకాన్ని రాష్ట్రంలో డ్వాక్రా మహిళల కేంద్రంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. తొలుత 11 జిల్లాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేస్తారు. ఒక్కో క్లస్టర్లో 1,000-1,500మందిమహిళలుంటారు. ఒక్కో ప్రాజెక్టుకు కేంద్రం రూ.5కోట్లు (ఇందులో 90% రాయితీ) ఇస్తుంది. రైతులు, చేతివృత్తి దారుల నుంచి ధాన్యం, వస్తువులను సేకరించి అమ్మకాలును చేపడతారు.

## బడుగు జీవులకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆర్ధిక సాయం



వధూవరులకు చెక్ అందించిన ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) అక్టోబర్ 6: పేద కుటుంబాలలో ఆడబిడ్డలకు వివాహం జరిపించే సమయంలో తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని లక్ష్యంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి అన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. జగ్గంపేట మండలం, ఇర్రిపాక గ్రామంలో కొత్తపల్లి రమణ కుమార్తె కొత్తపల్లి అనూష, మాస భూషణరావు వివాహ వేడుకకు హాజరైన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. నిరుపేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్వా చిన్నబాబు, పంతం సత్యనారాయణ, జ్యోతుల సత్యమూర్తి, కోనేటి వెంకటేశ్వరరావు, జ్యోతుల వీరభద్రరావు, ఫౌండేషన్ కమిటీ సభ్యులు గద్దె మారుతి, పుర్రె సూరన్న, ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గాజుల అలంకారంలో దుర్గమ్మ...భక్తులకు కనువిందు..



గోకవరం వీరభద్రుని గద్దెలో భగవద్గీత పోటీలు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి, ప్రతిరోజు అమ్మవారికి వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. భక్తులు భారీగా కుంకుమ పూజల్లో పాల్గొంటున్నారు.. సాయంత్రం సమయాల్లో మహిళలు లలిత సహస్ర పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. నాలుగవ రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరదేవిగా గాజుల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గాజుల అలంకారంలో అమ్మవారిని చూసి భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ సంతోషపడ్డారు. ఈ రూపంలో అమ్మవారు కనువిందు చేస్తున్నారని భక్తులు తెలిపారు. వీరభద్రుని గద్దెలో శరన్నవరాత్రి ఉత్సవాలను కమిటీ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గోకవరం వీరభద్రుని గద్దె కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో భగవద్గీత పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు, పిల్లలు పాల్గొనగా పాల్గొన్న వారికి మొదటి, ద్వితీయ, తృతీయ విజేతలుగా ఎంపిక చేశారు.అన్ని కార్యక్రమాల అనంతరం రాజా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాశరావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు సభ్యులు తెలిపారు.



## దెందులూరు మండలం ఎంపీడీవో గా కే శ్రీదేవి

అక్టోబర్ 6 (నిజం పత్రిక ప్రతినిధి): దెందులూరు నియోజకవర్గం, దెందులూరు మండలం ఎంపీడీవో గా కే శ్రీదేవిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎంపీడీవో గా కే శ్రీదేవి సోమవారం బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు తెలిపాయి.

## అమలాపురంలో సెక్షన్ 30 అమలు: డి ఎస్ పి ప్రసాద్



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6 : అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఈనెల ఆరు నుండి 20 వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమల్లో ఉంటుందని డిఎస్పీ టి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు. అమలాపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని అమలాపురం టౌన్, అమలాపురం తాలూకా, అల్లవరం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, ఐ. పోలవరం, కాట్రేనికోన పోలీస్ స్టేషన్లపరిధిలో ఈ సెక్షన్ వర్తిస్తుందన్నారు. దీని ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు,ఊరేగింపులు వంటివి జరపడానికి వీలులేదని ఆయన తెలిపారు. అటువంటివి జరపాలంటే ముందుగా అమలాపురం డిఎస్ పి వద్ద అనుమతి పొందవలసి ఉంటుందని డిఎస్పి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# కాఫీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి - అమర్ డిమాండ్

**ఏ.ఐ.టి.యు.సి జిల్లా కో - కన్వీనర్**



నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి( అక్టోబర్ 6 )

గూడెం కొత్త వీధి న్యూస్ ఏ.పి.ఎఫ్.డి.సి కాఫీ కార్మికుల సమస్యలు తెలుసుకునే క్రమంలో వారి సమస్యలు పరిష్కరించాలని ఎ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో జి. కె. వీధి మండలం లో దేవరపల్లి, చాపగడ్డ, ఎర్రవరం, ఆర్. వి. నగర్ లలో ఉన్న ఎస్టేట్ లలో క్వార్టర్స్ ని సమాధర్శించటం జరిగింది.ఈ సమాధర్శంగా అల్లూరి జిల్లా కో కన్వీనర్ అమర్ మాట్లాడుతూ ఎ.పి.ఎఫ్.డి.సి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారంచాలని యాజమాన్యానికి డిమాండ్ చేశారు.ఆదివారం క్వార్టర్స్ లలో ఉన్న కాఫీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అంతేకాకుండా వారి పని దినాలు గూర్చి మరియు సమస్యల గూర్చి పూర్తిగా అడిగితెలుసుకొన్నారు. కాఫీ కార్మికులకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగలను భర్తీ చేయాలని,కాఫీ కార్మికులు నివసిస్తున్న క్వార్టర్స్ లను తక్షణమే మరమ్మత్తులు చేసి వారికీ మౌలిక వసతులు కలిపించాలన్నారు. 50 సంవత్సర క్రితం నిర్మించినటువంటి కార్మికుల వసతి గృహలకు ఒక్కసారికూడా మరమ్మత్తులు చేయకపోవడం దారుణమని అన్నారు. 3 డివిజన్ లలో ఉన్నటువంటి క్వార్టర్స్ లలో ఒక్కచోటకూడా మరుగుదొడ్లు నిర్మించకపోవడం యాజమాన్యం ఎంత దారుణంగా నిర్లక్ష్యవైఖరిని కనబరుస్తుందో కళ్ళకు కట్టినట్టు కనబడుతుందని అన్నారు. తక్షణమే క్వార్టర్స్ కు మరమ్మత్తులు చేయించాలని బాత్రూమ్స్ నిర్మించాలని, మంచినీటి సమస్య లేకుండా చేయాలని సి. సి. రోడ్ లను ఏర్పాటు చేయాలని మౌలిక వసతలు పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దానితో పాటు వారికీ ఇస్తున్న కూలి రేట్లులో కూడా కాఫి పళ్ళ సేకరణ (హర్ వేస్టింగ్ )కాఫీ మచ్చకాయకు కిలో కి 20 రూపాయిలు,పీస్ రేట్ కు 15 రూపాయలు కేతాయించాలని,అలానే పెరుగుతున్న ధరల ఆధారంగా దినసారి కూలి రేట్లు పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎ. ఐ.టి.యు.సి మండల అధ్యక్షులు టీష్య బాబు వంతల బాబు, కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు, రాజ్ కుమార్,దేవరపల్లి ఎస్టేట్ కార్మికులు నాగరాజు, జర్జీ పడల్, చాప్పగడ్డ ఎస్టేట్ కార్మికులు గణేష్, నానీబాబు, ఎర్రవరం ఎస్టేట్ కార్మికులు క రుణనిద, క్రిష్ణ పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో వున్నా పేదలకు, వృద్దులకు, రగ్గులు,పంపిణీ



గిరిజన యువకుడు భూసారి,బోడేశ్వరరావు

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ( అక్టోబర్ 6) లకవరపు పేట పంచాయితీ లో యెర్రచెరువులు గ్రామనీకి చెందిన యువకుడు భూసారి బోడేశ్వరావు గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటూ మానవత్వంతో మారు మూల గిరిజన ప్రాంతాల్లో వున్నా పేదలకు, వృద్దులకు, రగ్గులు, సాలువలు బట్టలు పంపిణీ చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం సాగులు గ్రామంలో వృదులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది , అలాగే గ్రామానికీ చెందిన యువత కూడా సహకరిస్తున్నారని తెలిపారు,ఇప్పటివరకు 500 మందికి పంపిణి చేసినట్లు తెలిపారు ,కార్యక్రమంలో మొట్టడం ఆనంద్ గబులంగి బుజ్జిబాబు ,శెట్టి సత్యనారాయణ, భూసరి సురేష్ భూసరి దారబాబు పాల్గోన్నారు.

## జ్యోతుల నెహ్రు ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 6: కాకినాడ జిల్లా, జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. సోమవారం జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద దివ్యాంగుల ఉపకరణాల పంపిణీకి ఏర్పాట్లు అధికారులు, నాయకులు సమక్షంలో ఆయన పరిశీలించారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, జగ్గంపేట, గండేపల్లి ఎంపీడీవోలు చంద్రశేఖర్, నాతి బుజ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సోమవారం ఉదయం 8 గంటల నుండి జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో విభిన్న ప్రతిభవంతులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఉపకరణాల పంపిణీ జరుగుతుందని తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గ నాలుగు మండలాల నుంచి విభిన్న ప్రతిభవంతులు విచ్చేస్తారని, వీరికి కావలసిన అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కృష్ణంరాజు, గండేపల్లి పరిపాలనాధికారి క్రీ చందర్రావు, జగ్గంపేట సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 52 మద్యం షాపులకు 174 దరఖాస్తులు

పార్వతీపురం, అక్టోబర్ 06(నిజం చెపుతాం ప్రతినిధి) : నూతన మద్యం పాలసీ ద్వారా జిల్లాలోని 52 షాపులకు గాను 174 దరఖాస్తులు అందాయని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిశోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరించేందుకు ఇంకా మూడు రోజులే గడువు ఉన్నందున, మరింత ముమ్మర ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. ఆసక్తి గల వారు ప్రభుత్వం నిర్దేశించిన రూ.2లక్షలు ( నాన్ రిఫండబుల్ ) రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను సమర్పించాని చెప్పారు. అక్టోబర్ 9వ తేదితో గడువు ముగుస్తున్నందున దరఖాస్తు దారులు పార్వతీపురం, సీతానగరం, సాలూరు, కురుపాం, పాలకొండ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లలో దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. జిల్లాలో నూతన మద్యం పాలసీ చాలా పారదర్శకంగా జరుగుతుందని, అక్టోబర్ 11వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా తీసి షాపులను కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# జడుమూరు చెలకవీధి గ్రామంలో మంచినీటి కొరత



అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారం శ్రీకారం చుడతారని

- వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్.

నిజం నియస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా జీ.కే వీధి( అక్టోబర్ 6-) మండలంలోని సంకాడ పంచాయతీ జడుమూరు చెలకవీధి గ్రామంలో మంచినీటి మినీ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి పంపు హౌస్ నుండి ట్యాంకు కనెక్షన్ నీటి సరఫరా మరిచారని దీంతో మంచినీటి కొరతతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు గ్రామస్తులు వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ దగ్గర వారి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకుడు జీ.కే వీధి వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్ మాట్లాడుతూ 2018 సంవత్సరం మంచినీటి మినీ ట్యాంక్ మంజూరు చేసి ఆరు సంవత్సరాలు కావస్తున్న దీనికి సంబంధించిన గుత్తేదారుడు ఇప్పటివరకు దీనిని ట్యాంక్ నిర్మాణం పూర్తియిన గ్రామంలో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేసిన పంప్ హౌస్ నుండి ట్యాంక్ కలెక్షన్ నీటి సరఫరా మరిచాలని ఆయన పేర్కొన్నారు.రెండు కిలోమీటర్ల నుండి ఊట గడ్డ నుండి మంచినీళ్లు కాలినడకన తెచ్చుకోవడం జరుగుతుందని వర్షాకాలం అయితే చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పటికైనా అధికారులు చెలక వీధి గ్రామానికి మంచినీటి.ట్యాంక్ కనెక్షన్ ఇచ్చి సరఫరా చేయాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామస్తులు మాట్లాడుతూ అధికారులు స్పందించి పంపు హౌస్ నుండి ట్యాంక్ కనెక్షన్ ఇచ్చి మినీ ట్యాంక్ ద్వారానీటి సరఫరా అయ్యేటట్లుగా గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పిస్తారని చెలకవీధి గ్రామస్తులు మహిళలు మామిడి శిరీష (వార్డు మెంబర్) మామిడి కుర్మారావు,నారాయణ రావు, సాగర్,రాజేశ్వరి,చిన్నమ్మి, అప్పలమ్మ ,ఊర్వసి లోవరాజు, అధికారులకు కోరారు.

## ఆసక్తిగల యువకులకు అర్చకులుగా శిక్షణ

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా జీ.కే విధి (అక్టోబర్ 6)- మండలంలో ఆసక్తి కలిగిన గిరిజన యువకులకు పెదవలసలోని స్వయంభు వెలసిన బోదేశ్వర స్వామి శివలయంలో అర్చకులుగా శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరుగుతుందని ప్రధాన అర్చకులు లోత శివయ్య తెలిపారు.మండలాల్లో ఆసక్తిగల గిరిజనలు అర్చకులుగా ప్రతినెల 6వ తేదీన పెదవలస శివాలయంలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ఇప్పటికే సుమారు 15 మంది అర్చకులుగా శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు.గిరిజనులు ఎవరైనా శిక్షణ తీసుకోవాలనుకుంటే పెదవలస శివాలయంలో ప్రధాన అర్చకులు లోత శివయ్యని సంప్రదించవచ్చని విశ్వహిందూ పరిషత్ జీ.కే వీధి మండల ఆదివాసి అర్చక సంఘం గబులంగి చిన్నబ్బాయి తెలియజేశారు.

## వారాహికి అమ్మవారికి వైభవంగా చీర సారే ఉత్సవం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) అక్టోబర్ 6:కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లల మామిడాడ మేదరపేటలో వారాహి శక్తి పీఠం నందు అత్యంత వైభవంగా నవరాత్రులలో భాగంగా చీర సారి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. గొల్లల మామిడాడ గోదావరి వీధిలో చల్ల యమ్మ గారి స్వగృహం నుండి నల్లమిల్లి శ్రీనివాస బామిరెడ్డి సునీత దంపతులు యజ్ఞకర్తలుగా భాజా భజంత్రీలు మంగళ వాయిద్యాలు నడుమ చలిమిడి పానకం చీర సారీ పసుపు కుంకుమ గాజులు ఊరేగింపుగా భక్తులు కూడా వారికి స్వగృహాల నుండి అమ్మవారికి సారె తో గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి,పుర విధులలో తిరిగి వారాహి శక్తి పీఠానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి శ్రీనివాస బామిరెడ్డి దంపతులు ముందుగా సారెలు అమ్మవారికి సమర్పించి, అనుగ్రహం పొందారు. అనంతరం భక్తులు అందించిన సారెను అమ్మవారు స్వీకరించి భక్తులకు కుంకుమను ధారణ చేశారు. కార్యక్రమంలో వారహి అమ్మవారి శక్తి పీఠం నిర్వాహకులు, భవానీ భక్తులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన ఇసుక సరఫరా

భామిని మండలం కాట్రగడ-బి గ్రామం స్టాక్ పాయింట్ గా ఇసుక సరఫరా

అక్రమ రవాణాకు తావులేకుండా పారదర్శకంగా ఇసుక పంపిణీ

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి వెల్లడి

పార్వతీపురం, అక్టోబర్ 06(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో భామిని మండలం కాట్రగడ-బి గ్రామం స్టాక్ పాయింట్ గా ఇసుక సరఫరా ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవరెడ్డి పేర్కొన్నారు. అక్రమ రవాణాకు తావులేకుండా పారదర్శకంగా ఇసుక పంపిణీ చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఆదివారం విలేకరుల సమావేశంలో కలెక్టర్, ఎస్పీ ఇసుక సరఫరాపై వివరాలు వెల్లడించారు.ఇప్పటి వరకు భామిని మండలం నేరడి గ్రామంలో వెయ్యి మెట్రిక్ టన్నుల అక్రమ ఇసుకను జప్తు చేయటం జరిగిందన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలకు, రవాణాకు పాల్పడుతున్న 12 లారీలు, 2 జె.సి.బి.లు మరియు 2 ట్రాక్టర్లు సీజ్ చేసి వారి వద్ద నుంచి రూ.4,00,000/- జరిమానా వసూలు చేసి పాలకొండ పోలీసు స్టేషన్ నందు 2 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ వివరించారు.

## మంత్రి సుభాష్ కి లక్ష నలభై వేలు విరాళం అందజేసిన ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (ద్రాక్షారామ )అక్టోబర్ 6..నిజం చెపుతాం న్యూస్..

ద్రాక్షారామ పంచాయతీ నందు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఆదివారం రామచంద్రపురం మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి సుమారు 1,40,000 ల డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సూర్య పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ , ప్రైవేట్ స్కూల్స్ జిల్లా ప్రెసిడెంట్ సత్తిబాబు, నియోజకవర్గ అధ్యక్షుడు గుబ్బల రాము, సెయింట్ చైతన్య మేరీస్ స్కూల్ కరస్పాండెంట్ విజయ్, రామచంద్రపురం పట్టణానికి చెందిన వైష్ణవి స్కూల్ కరస్పాండెంట్ మల్లికార్జునరావు గురుదేవ్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గిరీష్ ప్రభు , కేరళ విజ్ఞాన్ సబీనా, ప్రశాంతి హై స్కూల్ సాయి భరద్వాజ్, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి



మహాదేవపూర్ (భూపాలపల్లి) అక్టోబర్ 06 ,(నిజం చెపుతాం న్యూస్)జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయ మూర్తి, పి నారాయణ బాబు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. జయుశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన బాల్నే మానస 32. తీవ్ర జ్వరంతో చికిత్స పొందుతూ, నాలుగు రోజుల క్రితం మరణించారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భూపాలపల్లి జిల్లా కోర్టు లో సబార్డినేటర్ గా పనిచేస్తున్న బాల్నే తిరుపతి భార్య చనిపోవడంతో విషయం తెలుసుకున్న న్యాయ మూర్తి నారాయణ బాబు ఆదివారం సూరారం చేరుకొని, వాళ్ల కుటుంబాన్ని ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. న్యాయమూర్తితో పాటు, కోర్టు సిబ్బంది, ఎస్సై పవన్ కుమార్, సూరారం మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, మడక ప్రతాప్ రెడ్డి, చల్ల రమేష్ రెడ్డి, చల్ల బాపు, బండం శ్రీనివాస్, మరియు తదితరులు ఉన్నారు.

## కొంగలవాటర్ ఫాల్స్ లో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం



వాజేడు ప్రతినిధి నిజం న్యూస్ అక్టోబర్ 6 ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని కొంగాల వాటర్ ఫాల్స్ లో ఎనిమిదిన్నరకు గల్లంతైన వ్యక్తి లభ్యం కొంగల వాటర్ ఫాల్స్ కు సందర్శించేందుకు అనుమతి లేనప్పటికీ కొందరు వ్యక్తులు పర్యాటకుల దగ్గర డబ్బులు తీసుకొని రహస్యంగా పంపిస్తున్నారు, ఈ తరహాలో అక్కడికి వెళ్లిన అభినయ్ 17 సంవత్సరములు ఘట్కేసరి అనురాగ్ యూనివర్సిటీలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు, ఆ వ్యక్తి కొంగల వాటర్ ఫాల్స్ లో స్నానం చేస్తూ గల్లంతయ్యాడు,ఇది తెలుసుకున్న స్థానిక వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ గాలింపు చర్యలు చేపట్టారు, గజ ఈత గల తోనే కొంగల వాటర్ ఫాల్స్ గాలింపు చర్యలు చేపట్టగా అభినయ్ బీటెక్ విద్యార్థి మృతి చెందిన బాడీ లభ్యమైంది.

## 200 లీటర్ల గుడుంబా పట్టివేత



వాజేడు ప్రతినిధి నిజం న్యూస్ అక్టోబర్ 6 వాజేడు మండల కేంద్రంలో ఈరోజు ఉదయం %చీఎ% 163 మీద మండపాక వద్ద పెట్రోలింగ్ చేస్తూ, వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇద్దరు వ్యక్తులు పట్టివేత 1. అత్కూరి రవి 2. అత్కూరి నాదు ఈ ఇద్దరు శంకరాజుపల్లి గ్రామస్తులు నంబర్ ప్లేట్ లేని హీరో హోండా ప్యాషన్ ప్లస్ బైక్ మీద వెళ్లుచు పోలీస్ వారిని చూసి పారిపోయే క్రమంలో వారిని పట్టుకోగా వారి ఇద్దరి దగ్గర ఒక సంచిలో 200 లీటర్ల గుడుంబా, వాటి విలువ 80,000/- ఉంటుంది, తాళ్ల గూడెం నుండి పట్టుకొని వస్తుండగా సంచుల సమక్షంలో గుడుంబా మరియు వాహనాన్ని సీజ్ చేసి వాజేడు పోలీస్ స్టేషన్ కి తీసుకొనివచ్చి ఈ ఇద్దరి వ్యక్తులపై , మరియు బైక్ పైన కేసు నమోదు చేయడం జరిగింది అని వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ తెలిపారు

## వనపర్తి సంస్థానాధీశులు రాజా వారికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన:-రావుల చంద్రశేఖర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 06 (నిజం చెపుతాం) వనపర్తి సంస్థానదీషులు రాజావారికి విజయాదశమి శుభాకాంక్షలు తెలియజేసిన రావుల చంద్రశేఖరరెడ్డి. విజయదశమి సందర్భంగా సంస్థానాదీషులు రాజ కృష్ణదేవరాయలు మరియు వారి కుమారుడు అరుద్రదేవ్ ని మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి కలసి దసరా పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా రాజు గారిని కలసి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనవాయితీ అని రావుల అన్నారు. విజయదశమి సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని రావుల ఆకాంక్షించారు. రావుల చంద్రశేఖరరెడ్డి గారి వెంట నందిమల్ల. అశోక్,యాదయ్య సాగర్ ఉన్నారు.

## అమరజీ లక్ష్మి దేవమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 06 (నిజం చెపుతాం ఇటీవలే మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకురాలు కామ్రేడ్ లక్ష్మీదేవమ్మ కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి నివాళులు అర్పించారు ఆదివారం వనపర్తి పట్టణంలోని కళ్యాణ్ సాయి మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అమరజీవి లక్ష్మీదేవమ్మ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు పార్టీ అభ్యున్నతికి లక్ష్మీదేవి అమ్మ చేసిన సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న:-జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 06(నిజం చెపుతాం) గోపాల్ పేట్ మండలం తాడిపర్తి గ్రామంలో మండల ఉపాధ్యక్షులు వామన్ గౌడ్ అధ్యక్షతన తిరుపతిరెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఇంటింటి సభ్యత్వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి సభ్యత్వ మండల ఇన్చార్జి మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు విచ్చేసి సభ్యత్వం చేయిస్తూ ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పీఎం ఎం కిసాన్ 18వ విడత నిధులు విడుదల చేశారు9.4 కోట్ల రైతుల ఖాతాలో 2000 రూపాయలు చొప్పున 20వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది రైతులు ఎంతో మంది ఆనందోత్సవంతో ఉన్నారు రైతులు దసరా ముందు ఈ డబ్బులు వేయడం వల్ల ఎంతో తెలియజేస్తున్నారు ఈ కిసాన్ సన్మానిది 2019లో ప్రారంభించి నేటి వరకు ఇచ్చిన మాట తప్పకుండా క్రమంగా వేస్తున్న నరేంద్ర మోడీకి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారు వనపర్తి జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజల స్వచ్ఛందంగా వస్తూ బిజెపి సభ్యత్వం తీసుకుంటూ రాబోయే రోజుల్లో బిజెపి అధికారం తప్పకుండా తెలంగాణ రాష్ట్రంలో వస్తుందని తెలియజేస్తున్నారు గ్రామాలు అభివృద్ధి జరిగాయి అంటే కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైన్లు ఎల్ఈడీ లైట్లు సర్పంచులకు నేరుగా 15 ఫైనాన్స్ కింద నిధులు విడుదల చేయడం జరిగింది కాబట్టి ఎంతో సుందరంగా గ్రామ పంచాయతీలు ఉన్నాయని అదే విధంగా గ్రామంలో వైకుంఠధామాలు రైతు వేదిక నిర్మాణాలు ఏర్పరచాలని ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ పది లక్షల రూపాయలు వైద్య ఖర్చులకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ముఖ్యంగా రైతులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతిస్తున్నారు సభ్యత్వానికి కాబట్టి తప్పకుండా బిజెపి నమ్మకం ఉందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ప్రజలు కాంగ్రెస్ని నమ్మే పరిస్థితిలో లేరని నరేంద్ర మోడీ పరిపాలన సురక్షితంగా సుభిక్షంగా కొనసాగుతుందని ఎలాంటి అవినీతి లేకుండా మూడోసారి కొనసాగుతుందని ప్రపంచ దేశాల్లో ఉన్న నరేంద్ర మోడీ కి ఆధార అభిమానలు ఉన్నాయని భారత్ మూడవ ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని శాశ్వత సభ్య దేశాల్లో చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు కాబట్టి బిజెపిని ప్రజలు నమ్ముతున్నారు కార్యక్రమంలో యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## నూలు డిపో మంజూరు పట్ల కాంగ్రెస్ హర్షం

### - వేములవాడలో సీఎం, మంత్రి పొన్నం,విప్ ఆది చిత్రపటాలకు పాలాభిషేకాలు.
### - ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపిన పార్టీ శ్రేణులు.



వేములవాడ,అక్టోబర్ 6,(నిజం చెపుతాం) వేములవాడ కేంద్రంగా యారన్(నూలు) డిపోను ఏర్పాటు చేసి రూ.50 కోట్ల నిధులను కేటాయించినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందుకు కృషి చేసిన మంత్రులు బట్టి విక్రమార్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ కి, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆదివారం కృతజ్ఞతలు తెలిపి. రాజన్న ఆలయం ముందు వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ లు మాట్లాడుతూయారన్ డిపోను వేములవాడలో ఏర్పాటు చేయడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం వ్యక్తం అవుతుందని తెలిపారు. దాదాపు 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మరమగ్గాల కార్మికుల కల నెరవేరిందని. ఇక వారి కష్టాలు తీరనున్నాయని వారన్నారు. వేములవాడ కేంద్రంగా యారన్ డిపోను ఏర్పాటు చేయడం వలన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలలోని సుమారు 30 వేల మరమగ్గాల కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరనున్నదని, చెప్పారు. యారన్ డిపో ఏర్పాటు చేయడం వలన మరమగ్గాల పరిశ్రమలోని నేతన్నలకు పెట్టుబడిదారులపై ఆధారపడకుండా నేరుగా వారి ఉపాధి లభిస్తుందన్నారు. మరమగ్గాల కార్మికులకు అవసరమగు నూలును టెస్కో క్రెడిట్ పద్ధతిలో సరఫరా చేసి వస్త్రాన్ని కొనుగోలు చేస్తుందని చెప్పారు. దసరా కానుకగా నూలు డిపోను మంజూరు చేసి. రూ 50 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇప్పపూల అజయ్, అన్నారం శ్రీనివాస్ నాయకులు సంఘ స్వామి యాదవ్, పాత సత్యలక్ష్మి, కనికరపు రాకేష్, పులి రాంబాబు గౌడ్, గూడూరి మధు, తోట రాజు, ముప్పిడి శ్రీనివాస్, కోలకాని రాజు, నాగుల రాము గౌడ్, ముప్పిడి శ్రీధర్, నాగుల విష్ణు, దాడి మల్లేశం, పీర్ మహమ్మద్, పుల్కం రాజు, జడల శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, వస్తాది కృష్ణ, వలి, అంబాటి చందు, నాగుల మహేష్, బైరి సతీష్ (పండు) పోన్ చెట్టి శంకర్, వెంకన్న, సాయి తదితరులు ఉన్నారు.

## 1260 రోజులుగా పేదలకు అన్నదానం

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వేములవాడ,అక్టోబర్ 6,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1260 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున రాజన్న ఆలయాము వద్ద ఉన్న పేదలకు, భక్తులకు అన్నార్తులకు 150మందికి స్వీటుతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని లినేటి అన్నదాతలుగా చొప్పకట్ల సరళ వీరి కుమారుడు కోడలు చంద్రశేఖర్ పల్లవి దంపతులు కూతుళ్లు అల్లుళ్లు వజ్జల కిషోర్ కుమార్ వత్సల దంపతులు, గర్షకుర్తి గిరిధర్ శర్మ సంధ్యారాణి దంపతులు మరియూ కుటుంబ సభ్యులు, పందిళ్ళ దేవరాజు జయంతి సందర్భంగా పందిళ్ళ రిషిత, పందిళ్ళ శివ చరణ్ శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వర రావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని, ట్రస్టు ఫోన్ నం. 92469 39388 నంబరు ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, నాగుల చంద్రశేఖర్, చల్లా సత్తయ్య, నక్క వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, గుమ్మడి కుమార్, దోమకొండ రాజ్యలక్ష్మి, వెల్మకన్నే మాధవి, జిమ్మేగారి రాజశేఖరశర్మ మధు కవిత, మధు ప్రత్యూష, చొప్పకట్ల చంద్రశేఖర్ పల్లవి దంపతులు, చొప్పకట్ల వర్శిత, చొప్పకట్ల రాఘవ, వజ్జల కిషోర్ కుమార్ వత్సల దంపతులు, గర్షకుర్తి గిరిధర్ శర్మ సంధ్యారాణి, పిట్టల మాధవి, గండూరి సంగీత రాణి, గండూరి సింధు, మోతె శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ దసరా ఉత్సవాలలో అలరించిన కూచిపూడి నృత్యం






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6,( నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు శ్రీ సత్య సాయి నృత్య అకాడమీ గురువర్యులు శ్రీ చంద్రశేఖర్ గారి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. గజవదన బేడువే, బ్రహ్మాంజలి, వరవీణా, శృంగార లహరి, కామాక్షి స్తుతి,సరస్వతి కీర్తన , అష్టలక్ష్మి, చంద్ర చూడ, దుర్గ స్తుతి మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న: ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే మేగారెడ్డీ



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 06 (నిజం చెపుతాం) దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అల్లంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ డాక్టర్ మల్లురవి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి , ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,గద్వాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అల్లంపూర్ కు వెళ్లిన ఎంపీ డాక్టర్ మల్లు రవిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి గద్వాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య కి కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలకడం జరిగింది.

## వస్త్ర మందిరం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 06 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన ఎద్దుల కాటన్స్ వస్త్ర మందిరం ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో ఇలాంటి వస్త్ర మందిరాలు ఏర్పాటు చేయడం పట్టణాభివృద్ధిలో ఒక భాగమని ఎమ్మెల్యేలు అన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్,ఓ,సి అందజేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 06 (నిజం చెపుతాం) గోపాల్పేట మండలం కేశంపేట గ్రామానికి చెందిన రామచంద్రయ్య గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యాడు, నిరుపేద కుటుంబానికి చెందిన తనకు ఆర్థికపరమైన సహాయాన్ని అందించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన బాధితుడికి మెరుగైన చికిత్స చేసుకునేందుకుగాను లక్ష రూపాయల ఎల్ ఓ సి ని ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారుతమ కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారుకార్యక్రమంలో మండల నాయకులు సత్యశ్రీలా రెడ్డి సురేష్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## త్రాగునీటికి కటకట అధికారుల నిర్లక్ష్యం



పెబ్బేరు మండలం అక్టోబర్ 06 (నిజం చెపుతాం) పెబ్బేరు పట్టణంలో ఒకటో వార్డులో ఉన్నటువంటి ప్రజలు త్రాగునీటికి గత ఆరు నెలలుగా అష్ట కష్టాలు పడుతున్నారు కొళాయి నీళ్ల సరఫరా సరిగ్గా లేదు దానికి తగ్గట్టుగా వారు సరఫరా చేసే నీళ్లలో చెరువు నుండి నేరుగా కుళాయిలోకి వస్తున్నాయి ఆవ ఆ వచ్చే నీళ్లు వాటి వాసన నాచు కూడిన పచ్చని నీరు సరఫరా చేస్తున్నారు అవి త్రాగిన వారికి రోగాల బారిన పడుతున్నారు చిన్నపిల్లలు పెద్దలు చాలా అస్వస్థకు లోనవుతున్నారు..... దీనిపై మండిపడిన కాలనీ ప్రజలు బిందెలతో నిరసన వ్యక్తం చేయగా....( మున్సిపల్ చైర్ పర్సన్ గారు అప్పటికప్పుడు..( అధికారులను అప్రమత్తం .. చేశారు) అంతకు ముందు నుంచి మోటార్లు సరిగా పనిచేయడం లేదు వాటిని పట్టించుకోవడం లేదు మైంటైన్ సరిగ్గా లేదు అని అక్కడ ఉన్న సిబ్బంది చెప్పడం జరిగింది అలాగే దీనిపై కమిషనర్ గారిని వివరణ కోరగా... వారు ఫోనులో స్పందించడం లేదు

## కరాటే పోటీల్లో వేములవాడ విద్యార్థిని పంపరి షణ్ముఖ ప్రియ రాష్ట్రస్థాయికి ఎంపిక

### - జిల్లా ఎస్పీ సార్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని



వేములవాడ,అక్టోబర్ 6,(నిజం చెవుతాం)కరీంనగర్ తిమ్మాపూర్ మండలం మహాత్మ జ్యోతి బాపులే( ఎం జి పి ) జూనియర్ కళాశాల సి ఈ సి ప్రథమ సంవత్సరం చదువుతున్న వేములవాడ పట్టణానికి చెందిన పంపరి షణ్ముఖ ప్రియా శుక్రవారం జగిత్యాల్లో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 19 కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో సాధించ గోల్డ్ మెడల్ కైవసం చేసుకోంది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఓకినవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్ అబ్దుల్ మన్నన్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన షణ్ముఖ ప్రియా మాట్లాడుతూ గత వేసవి కాలంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత సమ్మర్ క్యాంపులో కరాటే శిక్షణ పొందినానని, అలాగే ప్రతిరోజు నిరంతరంగా శిక్షణ కొనసాగించానని, తను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం సంతోషంగా ఉందని, ఉచిత వేసవి శిక్షణ తరగతులు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సార్ కు నాకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ కు మన్నాన్ కు ప్రోత్సహించిన, ప్రిన్సిపల్ శారద, తల్లిదండ్రులకు షణ్ముఖ ప్రియా కృతజ్ఞతలు తెలిపింది.

## అమ్మవారులని దర్శించుకున్న మనాలి ఠకూర్



రామగుండం అక్టోబర్ 6 (నిజం చెపుతాం )రామగుండం కార్పొరేషన్ లోని పలు చోట్ల లలిత త్రిపుర సుందరి అమ్మవారులను దర్శించుకుని ప్రతేకపూజల్లో పాల్గొని, మొక్కులు చెల్లించుకున్న అనంతరం, రామగుండం ప్రాంత అభివృద్ధి కి కృషి చేస్తున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ఆ అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, అలాగే ఈ ప్రాంతంలోని ప్రజలు సుభిక్షంగా, క్షేమంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని,భక్తులకి అన్న ప్రసాదం వడ్డించడం జరిగింది.

## ప్రజా పాలనలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే,పలు సమస్యలకు తక్షణ పరిష్కారం



రామగుండం అక్టోబర్ 6 (నిజం చెపుతాం) ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్,గోదావరిఖనిలో ఆదివారం రోజున రామగుండం నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ తమ సమస్యల గురించి,రామగుండం ఎమ్మెల్యేకి వివరించగా.. వారి వారి సమస్యలపై తక్షణమే స్పందించి, దీర్ఘకాలిక సమస్యలకు కూడా పరిష్కారం చూపడం జరిగినది.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఉన్న ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను సవినీయంగా విని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాలు,సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు,అందరికీ అందే విధంగా చేస్తామన్నారు. సమస్యలపై వచ్చిన ప్రజలంతా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సేవలు అభినందనీయమని, సమస్య చెప్పడంతోనే పరిష్కార మార్గం చూపారని, ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీ ఆర్ఎస్-టీబీజీకేఎస్ ఒక్కరోజు నిరసన దీక్షను భగ్నం చేసిన పోలీసులు



రామగుండం అక్టోబర్ 6 (నిజం చెపుతాం) సింగరేణి కార్మికులకు సంస్థ సాధించిన లాభాల వాటాలో..ఖచ్చితమైన వాటా ఇవ్వాలని,డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్- టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో ఒక్కరోజు నిరసన దీక్షకు పూనుకున్నారు. ఈ నిరసన దీక్షకు భారీ ఎత్తున గులాబీ శ్రేణులు,కార్మిక నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.చౌరస్తాలో ఏర్పాటు చేసిన టెంట్లను, కూల్చివేశారు. దీక్షకు తరలివచ్చిన నాయకులను ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను,గులాబీ శ్రేణులను,పోలీసులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారిని, చెదరగొట్టారు. పోలీసులకు,పార్టీ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం జరిగింది.

## ఎట్టకేలకు ధ్వజస్తంభం ముహూర్తం ఖరారు



గార్ల, అక్టోబర్ 5, నిజం న్యూస్:- ఎట్టకేలకు గార్ల శివారు మర్రిగూడెం వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలోని ధ్వజస్తంభం పాతది కూలిపోయిన తదుపరి భక్తుల సహాయార్థంతో నూతన ధ్వజస్తంభం ఫోటో కాల్ పాటించలేదని వాయిదా పడినటువంటి ముహూర్తం ఖరారు అయినట్టు, పాల్గొన్న దాతలు, భక్తులు ఆలయ బాధ్యులు తెలిపారు. వేటవెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని భక్తులను ప్రజలను ఉద్దేశించి తెలిపారు. ఎండోమెంట్ కార్యనిర్వాహక అధికారిని సమత అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ కార్యనిర్వాహక అధికారిని అర్చకుల సమూహం ఎమ్మెల్యే కోరం కనకయ్య కు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ధ్వజస్థంభ ప్రతిష్టాపన స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా అనంతరం ధ్వజస్థంభ ప్రతిష్టాపన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అదేవిధంగా దుర్గాదేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని మర్రిగూడెం గ్రామంలో కాంతారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద స్వాములతో కలిసి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండ రాము గౌడ్ భూక్య నాగేశ్వరరావు యాకుబ్ పాషా రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి కస్నానాయక్ రమేష్ బాబు పరుచూరి కుటుంబరావు కందునూరి ఉపేందర్ మల్లం నరేందర్ అశోక్ రామ్ సింగ్ హరి నాయక్ మల్లిబాబు గోపి అర్చకులు అచ్యుత్ రాము స్వాములు భక్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ కట్టారు రైతులను మరిచారు



పెద్దమందడి మండలం రిపోర్టర్ అక్టోబర్ 06 (నిజం చెపుతాం) పెద్దమందడి మండలం చిలుకటోని పల్లి గ్రామ శివారులో గల బుర్రవాగు చెక్ డ్యామ్ అంచున ఉన్న రైతుల పొలాలు నీట మునిగాయి.వివరాల్లోకి వెళితే 400 కెవి సబ్ స్టేషన్ నుంచి వరద నీరు వట్టికుంట రైతుల పొలాల నుంచి (మీదుగా) వచ్చి బుర్రవాగులో చేరేది ఇంతకు ముందు. కానీ ఇప్పుడు బుర్రవాగు మీద చెక్ డ్యామ్ కట్టడంతో వరద నీటికి దారి లేకుండా పోయింది. రైతులు ఈ విషయంపై చెక్ డ్యామ్ పనులు జరుగుతున్న సమయంలో కాంట్రాక్టు గారితో మాట్లాడగా అయితే కట్ట అంచునుంచి ఒక డ్రైన్ కాలువ తీసి చెక్ డ్యామ్ అలుగుక్రింది భాగంలో కలుపుతామని అన్నారు. తర్వాత అలాంటి నిర్మాణాలు ఏవి చేయలేదు.అతి త్వరలో డ్రైనేజీ కాల్వ పనులు పూర్తిచేస్తే వచ్చేసీజన్లో పంట సాగు చేసుకుని బ్రతుకుతామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.

## దళిత మహిళ పంచాయతీ కార్యదర్శి వేధించిన డి.వై.గిరి ని వెంటనే శిక్షించాలి

### - ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
### - పలు సంఘాల దళిత గిరిజన సంఘాల నాయకులు డిమాండ్.





కురవి,నిజంచెపుతాం, అక్టోబర్, 06:దళిత మహిళ పంచాయతీ కార్యదర్శి వేధించిన డి.వై.గిరి పై వెంటనే శిక్షించాలి, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అన్ని పలు సంఘాల దళిత,గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ యువజన సంఘం కురవి మండల అధ్యక్షులు ఇరుగు వెంకన్న అధ్యక్షతన,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న విగ్రహానికి పూలమాలవేసి విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు,విద్యావంతుల సిండికేట్ రాష్ట్ర కన్వీనర్ గూగుల్ కిషన్ నాయక్ మాట్లాడుతూ...కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామం చెందిన పంచాయతి కార్యదర్శి వంగూరి నాగలక్ష్మీని అదే గ్రామానికి సంబంధించిన దొంతు యాదగిరి గౌడ్(డి.వై.గిరి) అను అతను ఒక సంవత్సరం నుండి తట్టుపల్లి గ్రామానికి పంచాయతీ సెక్రెటరీగా నిధులు నిర్వర్తిస్తున్న అధికారిని మానసిక ఒత్తిడికి గురి చేస్తూ వేధింపులకు గురి చేస్తూ లైకింగ్కంగా వేధిస్తూ ఆమె ఆత్మహత్యకు పాల్పడ్డ డి.వై.గిరి వెంటనే అరెస్టు చేయాలని పలు దళిత గిరిజన సంఘాలు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపే డిమాండ్ చేశారు. మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మిని పలు దళిత,గిరిజన సంఘాలు పరామర్శించి,కురవి మండల కేంద్రానికి విచ్చేసి తట్టుపల్లి గ్రామానికి పంచాయితీ కార్యదర్శి గా పనిచేస్తున్న ఆమెను పలు ఇబ్బందులకు గురిచేసిన వారిని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు అధికారులను కోరారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి.. పలు సంఘాలు నాయకులు మాట్లాడుతూ... డి.వై.గిరి గౌడ్ వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి రమేష్,ఆల్ ఇండియా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సోమవారపు వీరస్వామి, బహుజన సమాజ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు ఐయితం ఉపేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, అంబేద్కర్ యువజన సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేలు మాట్లాడుతూ... డి.వై.గిరి గతంలో కూడా దళిత మహిళలపై ఎన్నో సంఘటనల మహిళలపై వివక్షత చూపుతూ గతంలో కూడా ఇలాంటి ఆరోపణలు చవిచూడడం జరిగిందని వారన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు కామెంధ్ల వీరన్న,స్కూల్ మాజీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య,ఇరుగు రవీందర్,కందిపాటి వీరన్న,మండల యూత్ నాయకులు కొర్ని అనిల్,జంగం రవి,మహంకాళి మల్లయ్య,పలు సంఘాలు నాయకులు పాల్గొని వెంటనే అరెస్టు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.

## అసంఘటిత రంగా కార్మికులకు అండగా ఉండేది ఒక్క సిపిఎం

### - హమాలీ శాఖల మహాసభలో పాలడుగు భాస్కర్



గార్ల, అక్టోబర్ 6, నిజం న్యూస్:-అసంఘటిత రంగాల కార్మికులకు అండగా నిలిచి వారి హక్కుల పోరాటం లో ఎర్రజెండా చాంపియన్ గా పోరాటం నిక్కచ్చిగా అండగా ఉండి చేస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం నిర్వహించిన సిపిఎం నాలుగు హమాలీ శాఖల మహాసభలో మాట్లాడారు.హమాలీ కార్మికులకు ఎగుమతి, దిగుమతులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ధరల పెరుగుదల కు పోరాటాలు చేస్తుందన్నారు. ముందుగా సిపియం జెండాను సినియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఆవిష్కరించారు.ఈ మహసభలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, జిల్లా నాయకులు భూక్య హరి నాయక్ మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు,కె.ఈశ్వర్ లింగం,నాయకులు అలవాల రామకృష్ణ, ఎస్.నాగరాజు, జి.వీరభద్రం, వి.ఇస్తారి,సర్వయ్య,ప్రవీణ్, సర్వర్, మల్లయ్య,కె మహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం గ్రాండ్ సక్సెస్




సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 06, (నిజం చెబుతము) సిరిసిల్ల పట్టణం లోని విజ్ఞాన వర్ధిని హై స్కూల్ తరుపున 2005-2006 బ్యాచ్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన వర్ధిని హై స్కూల్ పూర్వవిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం సెప్టెంబర్ 06 ఆదివారం రోజున సిరిసిల్ల లోని లహరి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా కలిసి ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 2005- 2006 చదువుకున్న పూర్వవిద్యార్థులంతా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏ స్థాయిలో స్థిరపడినా.. తాము ఎక్కడి నుంచి వచ్చామో వారు మరచిపోలేదు. నాటి జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. అనంతరం సుమారు 100 మంది పూర్వ విద్యార్థులకు జ్ఞాపికలను ముఖ్యఅతిథులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన వారు కొనియాడారు. విజ్ఞాన వర్ధిని హై స్కూల్ కి తమ సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సేవా కార్యక్రమాలతో ముందుకెళ్లాలని. ఐక్యతను మరింత పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం ముందు ఉండి నడిపిన విద్యార్థులు శ్రీకాంత్, మహేందర్, కార్తీక్, వెంకటసాయి, %ఎష్ట్ర%. కార్తీక్, ప్రదీప్ వీరికి మిగతా విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## సుల్తానాబాద్ ఫోటో- వీడియో గ్రాఫర్స్ ప్రమాణ స్వీకారంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (నిజం చెపుతాం):- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సుల్తానాబాద్ మండలం, నర్సయ్యపల్లి విజయ ఏసీ ఫంక్షన్ హల్ లో ఆదివారం రోజున సుల్తానాబాద్ మండల ఫోటో %ఆ% వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణస్వీకార మహోత్సవం సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వాల చేసి ప్రమాణస్వీకారణ కార్యక్రమాన్ని ప్రారంభించి నూతనంగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే సుల్తానాబాద్ మండలం ఫోటో %ఆ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల ఫోటో %ఆ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మరియు సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



వనపర్తి మండలం రిపోర్టర్ అక్టోబర్ 6 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా కేంద్రంలో కమ్మరి వీధి 2 వ వార్డులో మరణించిన వడ్ల సురేందర్ గారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి వనపర్తి పట్టణంలో కమ్మరి వీధి 2వ వార్డు కు చెందిన వడ్ల సురేందర్ గారు ఈరోజు మరణించడం జరిగింది స్థానిక 2వ వార్డ్ ఇంచార్జ్ పి రంజిత్ కుమార్ వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, కమ్మర్ రాజు, చుక్కయ్య శెట్టి, కమ్మర్ శేఖర్, శ్రీనివాసచారి, పానుగంటి అశోక్, 1వ వార్డు ఇంచార్జ్ చుక్క రాజు, దాసరాజు నరేష్ , పురుషోత్తం చారి, నాగరాజు చారి అజ్జు మారం సురేష్ ,యాదగిరి, శ్రీనివాసులు, అందరూ కలసి మరణించిన వడ్ల సురేందర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## 8 వ తేదీన బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేయండి.

### - టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు.

ఏటూరునాగారం అక్టోబరు6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:ఈనెల 8వ తేదీ మంగళవారం నాడు టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సహకారంతో మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సాయంత్రం 4 గంటలకు బతుకమ్మ ఉత్సవాలుప్రారంభమవుతాయని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు, జిల్లా కార్యదర్శి మరియు మహిళా విభాగం అధ్యక్షురాలు మేడి చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో జిల్లాలోని మహిళ ఉన్నతాధికారులు, మహిళా అధికారులు మరియు మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు



గూడూరు ప్రతినిధి అక్టోబర్ 06 (నిజం చెబుతాం) గూడూరు మండలం లో ఎంపిటిసి టు పరిధిలోగల ఎస్సీ కాలనీలో కొద్ది రోజుల క్రితం. ఆనారోగ్యంతో. మరణించిన మైదం బుజ్జమ్మ గారి ఫోటోకు నమస్కారం చేసిరెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది గూడూరు మండల బిఆర్ఎస్ పార్టీనాయకులుఈ కార్యక్రమంలో. మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ గూడూరు మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాష సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ నాయక్ టౌన్. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీదురు వెంకన్న సీనియర్ నాయకులు వల్లెపు శ్రీనివాస్.మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య గూడూరు టౌన్ మాజీ అధ్యక్షులు ఏదునూరు వెంకన్న సినియర్ నాయకులు. బొంత రామన్న. మాలోతు రాజారాం వాంకుడోతు వెంకన్న బోడ సూరయ్య. జేరుపోతుల సాంబయ్యయూత్ యువ నాయకులు నీలం సతీష్ చదవాల వెంకటేశ్వర్లు మేనరాతి వెంకన్న. తదితరులు పాల్గొన్నారు

## దుర్గాదేవి ని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచిన కురవి భక్తులు



కురవి,నిజంచెపుతాం,అక్టోబరు 06: కురవి మండల కేంద్రంలోని విగ్రహ దాత బుడమ సురేష్,చీరల దాతలు వెమిశెట్టి. జగదీష్ కళ్యాణ్ దంపతుల ఆధ్వర్యంలో దసరా చేసే ఏరియాలో దుర్గాదేవీ నవరాత్రులు పురస్కరించుకొని సాయిబాబా మందిరం వారిచే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైపాల్ రెడ్డి, నవీన్ రెడ్డి,వీరేష్ వినోదు నవీన్,సాయి, వినయ్,వెంకటేష్,విజయ్,మణికాంత్,లోకేష్, వీరేష్,మోహన్,భవాని మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో,పూజలతో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

## అక్రమంగా గోవులను నిర్బంధించి తరలిస్తున్న నిండితులపై కేసు నమోదు



వాజేడు ప్రతినిధి అక్టోబర్ 6 వాజేడు మండల కేంద్రంలోఈ రోజు ఉదయం తెల్లవారు జామున జగన్నాథపురం గ్రామం నందు వాహనాలు చెక్ చేస్తుండగా ఒక బొలెరో వాహనా%శీ%లో ఏటువంటి అనుమతి లేకుండ ఆవులను నిర్బంధించి చత్తీస్గడ్ నుండి హైదరాబాద్ గోవడ శాలకు తిసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులు 1. షేక్ అలీ 2. షేక్ మొయినుద్దీన్ లపై కేసు నామోదు చెయ్యడం జరిగింది ఈట్టి గోవులను వాటి సంరక్షనార్థం ఘోషాలకు తరలించడం జరిగింది . ఈ సందర్భముగ వాజేడు వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ గారు చట్టా వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భముగా సూచించడం జరిగినది.

## చిల్కానగర్ ఉప్పల్ డివిజన్ లో దేవి శరన్నవరాత్రి పూజలలో పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6 ( నిజం చెబుదాం)దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ లో కావేరి నగర్ ద్వారకానగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆదివారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారికి పూజలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమం లో మండప నిర్వాహకులు ,దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6( నిజం చెబుదాం ) ఉప్పల్ భగయత్ హెచ్ఎండి లేఔట్ నందు స్వయంబుగా వెలసిన బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శుక్రవారం భక్తులకు అమ్మవారు లలిత పరమేశ్వరి దేవి అలంకరణ అవతారంలో దర్శనమిచ్చారు, పూజల అనంతరము మహిళా భక్తుల చేత కుంకుమార్చన జరిగింది, అనంతరం అన్నదాతలు లక్ష్మారెడ్డి సూర్య కలిసి ఏర్పాటు చేస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో అశేష భక్తజనం పాల్గొన్నారు,ఆలయ అర్చకులు చిర్వ సుమన్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కంచమీది శివయ్య ముదిరాజ్ వ్యవస్థాపక అధ్యక్షులు, కమ్మ లక్ష్మణ్, షామీర్పేట వినోద్ రెడ్డి, పొట్లూరి ఉపేందర్, రమాకాంత్ రెడ్డి, బొమ్మల సుధాకర్, రాకేష్ రెడ్డి, పూజల ప్రభాకర్ చింతల నరసింహారెడ్డి, రెడ్డి గారి సంజీవరెడ్డి, బెల్లంకొండ మల్లేష్, రెడ్డి గారి నరసింహారెడ్డి, ఏలూరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## దసరా నవరాత్రి పురస్కరించుకుని పలు అమ్మవారి మండపాలను సందర్శించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,అక్టోబర్ 06(నిజం చెపుతాం ):- దసరా నవరాత్రి పండుగను పురస్కరించుకుని 4వ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో,విశేష అలంకరణలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి అమ్మవారికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమల్లో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ,దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చందానగర్:సీనియర్ నాయకులు మిరియాలు రాఘవ రావు, సుప్రజ ప్రవీణ్, గోపాల్ యాదవ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.తారానగర్ కానుకుంట: శ్రీను, సాయి,విశాల్,బాలు, ఆకాష్,రవితేజ,రామేష్ తదితరులు పాల్గొన్నారు.నల్లగండ్ల హుడా:రవి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రఘు, ఇంజమూరి శ్రీనివాస్, సుభాష్, చింటూ,రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రుల సందర్భంగా శివగంగ దేవాలయంలో అన్నదానం



మహేశ్వరం, అక్టోబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరంలో ప్రసిద్ధిగాంచిన శివగంగ దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మోదిని ప్రభు లింగం, మోదిని సంతోష్ కుమార్ దేవీ నవరాత్రుల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివగంగ దేవాలయ చైర్మన్ ఆల్లె కుమార్, ఈవో మురళీకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## శ్రీగిరి శిఖరంపై లలితేశ్వరిగా దర్శనమిచ్చిన భవాని మాత

**- భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన జగన్మాత**
**- నవరాత్రుల్లో దేవిని పూజిస్తే పది జన్మల పాపాలు తొలగును**
**- శ్రీగిరి ఆలయ నిర్వాహకులు గురు స్వామి మందడి సుదర్శన్ , శివానంద స్వామి**







దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 06 (నిజం న్యూస్): దేశవ్యాప్తంగా హిందువుల ప్రధాన పండుగలలో విజయ దశమి ఒకటి అని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు గురు స్వామి మందడి సుదర్శన్ , శివానంద స్వామి అన్నారు. దేవి శరణ నవరాత్రులు పురస్కరించుకొని నారాయణపేట జిల్లా అతి సమీపంలోని సింగారం గ్రామ శ్రీగిరి శిఖరంపై వెలసిన భవాని మాత ఆలయంలో ఆదివారం అమ్మవారు లలితేశ్వరి దేవిగా అలంకరణతో దర్శనమిచ్చి భక్తుల పూజలు అందుకున్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంమైన ఆరాధ్య దైవంగా నిత్యం ప్రజల ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న జగన్మాతగా విరాజిల్లుతున్నట్లు భక్తులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా స్వామి మందడి సుదర్శన్ , శివానంద స్వామి మాట్లాడుతూ దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు అమ్మను అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారన్నారు. శరన్నవరాత్రుల్లో (దసరా ) అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. తొలి మూడు రోజులు పార్వతిగా, తర్వాతి మూడు రోజులు లక్ష్మిగా, చివరి మూడు రోజులు సరస్వతిగా ఆరాధిస్తారు. నవరాత్రుల్లో దేవిని పూజిస్తే పది జన్మల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకంగా.. శరన్నవరాత్రుల్లో నవదుర్గల అలంకారంలో అది పరాశక్తి దర్శనమిస్తుందన్నారు. అనంతరం లలితా నామ సహస్రనామం పారాయణలతో భక్తులు అమ్మవారిని పూజిస్తూ దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

## రహమత్ నగర్ కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జూబ్లీహిల్స్ అక్టోబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ %ర్యా=% హిల్స్ క్రీడా మైదానం లో కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకలు ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజ లు చేశారు బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. ఆడపడుచులు అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు చిన్నారు లు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు ఈ నేపథ్యంలో రహమత్ నగర్ కార్పొరేటర్ సీ ఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ వేడుకలు రహమత్ నగర్ డివిజన్ లో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించము ప్రతి ఒక్కరూ సాంస్కృతి సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలన్నారు బొడ్డెమ్మ ఆరంభం నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే ముందుగా ఆ దుకుంటామన్నారు. బతుకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరీ మాతను గుమ్మడి పూలతో తయారుచేసి అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున



తరలివచ్చి బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటారని ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జూబ్లీహిల్స్ కంటెస్టెడ్



ఎమ్మెల్యే అజరుద్దీన్ బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన నవీన్ యాదవ్ ఉపేందర్ రెడ్డి నిరంజన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన మేయర్ గద్వాల విజయలక్ష్మి కార్పొరేటర్ సిఎన్ రెడ్డి

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చదువుల తల్లి హిందుకు సన్మానం

**- చదువుకు పేదరికం అడ్డుకాదు**
**- దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్**



చేవెళ్ల, అక్టోబర్ 06 (నిజం న్యూస్) : చేవెళ్ల గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కూతురు హిందు కాళోజీ యూనివర్సిటీ వరంగల్ లోని నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ఉచిత సీట్ సాధించిన విషయం దాదాపు మండల ప్రజలందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు సాయన్న ఇంటికి వెళ్లి హిందును, తన తండ్రి సాయన్నను శాలువాలతో సన్మానించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటో అందించి అభినందించారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ.. చదువుకు పేదరికం అడ్డుకాదని హిందు నిరూపించిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంబీబీఎస్ సీట్ సాధించచడం గొప్ప విషయమాన్ని, పట్టుదలతో చదివితే విజయం దక్కుతుందనడానికి హిందు ఎంబీబీఎస్ ఉచిత సీట్ సాధించడమే నిదర్శనమన్నారు. సాయన్న కుటుంబంలో సరస్వతి పుత్రులు జన్మించారని తెలిపారు. డాక్టర్ అయి పేదలకు వైద్యం అందించాలని హిందుకు సూచించారు. తన తండ్రి కష్టాన్ని చూసి పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ లో ఉచిత సీట్ సాధించిన హిందును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి హిందు స్టేషనరీ ఖర్చుల కోసం బురాన్ ప్రభాకర్ రూ.10 వేలు బహుమానంగా అందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, సీనియర్ పాత్రికేయులు బేగరి గోపాల్, రాకేష్, మధు, కోర్టు యాదయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

## భవిష్యత్తులో అందరికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

**- వన్ స్టేట్ - వన్ కార్డ్ ద్వారా రేషన్, ఆరోగ్య సేవలు.**
**- నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, అక్టోబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి:భవిష్యత్ లో తెలంగాణ ప్రభుత్వం అందించే ఏ సంక్షేమ పథకమైనా వన్ స్టేట్ - వన్ కార్డ్ ద్వారానే అందిస్తామని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రేపటితో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల పైలట్ ప్రాజెక్టు ముగింపు ఉండటంతో అధికారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... 119 నియోజకవర్గాల్లో 238 గ్రామాలను ఎంచుకుని డిజిటల్ సర్వే నిర్వహించామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన మహేశ్వరం మండలం పెద్దమ్మ తండాలో డిజిటల్ సర్వే రేపటితో ముగియనుందనీ ఆయన తెలిపారు.తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసి రేషన్, ఆరోగ్య సేవలు, రైతుబంధు, ఫించన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ డిజిటల్ కార్డు ద్వారా అందిస్తామని ఆయన తెలిపారు. దీనికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఆధార్ సహా ఏదైనా గుర్తింపు కార్డులను అధికారులకు చూపితే డిజిటల్ ఫోటో తీసుకుంటారని ఆయన చెప్పారు. పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలుకు ఈ డిజిటల్ కార్డులు ఎంతగానో దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రావిరాల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను

**- అందెల శ్రీరాములు యాదవ్.**

మహేశ్వరం, అక్టోబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల గ్రామంలో 402, 403 బూత్ లలో స్థానిక కౌన్సిలర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వ నమోదును ప్రారంభించారు. అనంతరం శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ .. రావిరాల గ్రామంలో 2018 సంవత్సరంలో జరిగినటువంటి ఎమ్మెల్యే ఎన్నికల నుండి నేటి 2024 పార్లమెంట్ ఎన్నికల వరకు ప్రతి ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీకి సంపూర్ణమైన మెజారిటీ ఇచ్చినందుకు వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు ఉన్నారని వారందరినీ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా సభ్యత్వ నమోదు ద్వారా చేర్పించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు రచ్చ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బూత్ అధ్యక్షులు లింగం, రాజ్ కుమార్, ఉప్పునూతల యాదగిరి, గున్నాల శ్రీనివాస్, గ్రామ యువకులు, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా రెండవ సారి మద్ది కరుణాకర్ రెడ్డి ఏకగ్రీవంగాఎన్నిక



మహేశ్వరం, అక్టోబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ గా తుమ్మలూరు గ్రామ మాజీ సర్పంచ్ మద్ది కరుణాకర్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కబడ్డీ సంఘం జ్యోతి క్లబ్ సరూర్ నగర్ లో సర్వసభ్య సమావేశా న్ని నిర్వహించారు. సమావేశం అనంతరం మద్ది కరుణాకర్ రెడ్డిని జిల్లా కబడ్డీ చైర్మన్ గా రెండవ సారి సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శిగా కె. జగదీశ్వర్ యాదవ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా మద్ది కరుణాకర్ రెడ్డి, అధ్యక్షులుగా రవికుమార్, ఉపాధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పి. సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా రాజు, సంయుక్త కార్యదర్శిలు గా చంద్రమోహన్ గౌడ్, లింగం గౌడ్ లను ఎన్నుకున్నారు. అనంతరం చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మద్ది కరుణాకర్ రెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## ఉదారత చాటుకున్న భాగం ఫౌండేషన్...



### - గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి 10 వేలు ఆర్థిక సాయం

బోనకల్: అక్టోబర్ 6. నిజం చెపుతా%శీ%బీ భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. గుండె ఆపరేషన్ చేయించుకున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ, 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన చిన్నారి పోదిలం రోహిత్ కి గుండెలో రంధ్ర ఉండటంతో ఇటీవల శాస్త్ర చికిత్స చేయించుకున్నాడు. చిన్నారి వివరాలు తెలుసుకున్న భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం సాయమందించేందుకు ముందుకొచ్చారు. అనుకున్నదే తడవుగా రోహిత్ ని పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. చిన్నారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భాగం రాకేష్ సేవ గుణాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా చదువులో రాణిస్తున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, ప్రోత్సాహక నగదు బహుమతులతో పాటు పేదలకు నిత్యవసరాల పంపిణీ, ఇతర సేవా కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగిస్తున్న భాగం సేవా ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమంలో అల్లిక కాశయ్య, ప్రభాకర్ మర్రి హరీష్, గోపి, వెంకటకృష్ణ, కార్తీక్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ కి జన్మదిన శుభాకాంక్షలు



అక్టోబర్ 6 (నిజం చెపుతాం న్యూస్): వైరా జూలూరుపాడు వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, కృష్ణ, రాజా,స్థానిక నాయకులు తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మండల వ్యాప్తంగా కబ్జాకు గురై మాయం అవుతున్న కుంటలు చెరువులు

### - మాకు ఎటువంటి సంబంధం లేదని వ్యవహరిస్తున్న రెవెన్యూ మరియు ఇరిగేషన్ సంబంధిత శాఖల అధికారులు



అక్టోబర్ 6 (నిజం చెపుతాం న్యూస్):వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు మాట్లాడుతూమండల వ్యాప్తంగా ఉన్నటువంటి చెరువులు కుంటలు మాయం అవుతున్న మాకేం సంబంధం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వ ఆస్తులను కుంటలను చెరువులను సంబంధిత ప్రభుత్వ అధికారులే కాపాడాలి అలాంటిది అక్కడ చెరువు ఇక్కడ కుంటలు మాయమై పోతున్నవి సర్వేలు చేసి హద్దులు నిర్మించండి అంటూ వినతి పత్రాలు ఎన్ని ఇచ్చిన ఉపయోగం లేకుండా పోతుంది అన్నారు మండలంలో మరీ ముఖ్యంగా కాకర్ల పాపకొల్లు వెంగన్నపాలెం గ్రామపంచాయతీలలో ఉన్న జమ్మికుంట చెరువు కొత్తూరు గ్రామపంచాయతీ జడల చింత ఊరు ఎదురుగా ఉన్న లక్ష్మీదేవి కుంట కాకర్ల ఎర్ర వాగు చెరువు ఈ చెరువు అలుగునీళ్ళు పోయే పరిస్థితి కూడా లేదు అది కూడా ఆక్రమణకు గురైనది దీనితోపాటు చెరువు చుట్టూ ఉన్న పరిసర గ్రామాలు కాకర్ల రామచంద్రపురం గుండే పూడి వెంగనపాలెం దండు మిట్ట తండ ఈ గ్రామాల రైతులు చెరువు పక్కన భూములు ఉన్నవారు చెరువు శిఖం భూమిని (కలుపుకొని) ఆక్రమించుకున్నారు దీనిపై సమగ్ర సర్వే నిర్వహించాలని రైతులు కోరుతున్నారు పాపకొల్లు చెరువు కొద్ది కొద్దిగా అక్రమనకు గురవుతూ కనుమరుగవుతూ వస్తున్నవి అట్టి చెరువులను సర్వే చేసి గతంలో చెరువు సికం భూమి ఎంత ఉందో అంత కొలతలు వేసి హద్దులు నిర్మించండి అంటూ సంబంధిత ఆఫీసు చుట్టూరా తిరిగి తిరిగి చెప్పులు అరుగుతున్నాయే తప్ప అట్టి చెరువులకు సర్వే జరగట్లేదు హద్దులు నిర్మించట్లేదు ప్రభుత్వ చెరువుల కుంటలపై ఎందుకు ఇంత నిర్లక్ష్యమో ఎవరికీ అర్థం కానటువంటి పరిస్థితిగానే మిగిలిపోతుంది అని ఆయన అన్నారు ఆక్రమణకు గురై ఉన్న కాస్త కుంటలు చెరువులు కూడా కనుమరుగయ్యే దశలో ఉన్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా ఆక్రమణల్లో ఉన్నటువంటి కుంటలు చెరువులను మాయం కాకుండా సర్వేలు చేసి హద్దులు నిర్మిస్తే బాగుంటుందని సంబంధిత రెవెన్యూ మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా సర్వే నిర్వహించాలని ఆయన అన్నారు లేనిచో రెవిన్యూ శాఖ మంత్రికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి




అక్టోబర్ 6 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లావైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా కొత్తగూడెం పి ఆర్ ఫంక్షన్ హాల్ నందు వారికి గౌరవ ప్రధంగా బొకే ఇచ్చి శాలువాతో కబడ్డీ అసోసియేషన్ కమిటీ మరియు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.

# కొనలెం...తినలెం...

### - ఆకాశాన్ని అంటుతున్న కూరగాయ ధరలు
### - పేదవాడు కొనలేని పరిస్థితి




చర్ల అక్టోబర్ 6( నిజం న్యూస్ ) కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.. పొద్దంతా కాయకష్టం చేసిన పేదవాడు కూరగాయలు కొనలేని పరిస్థితికి చేరుకున్నాడనే చెప్పాలి!కూరగాయలు కొనాలంటేనే సామాన్య ప్రజలు భయపడుతున్నారు మార్కెట్ లో నిన్నటి వరకు కేజీ టమాటా ధర 40 రూపాయలు. అమాంతంగా కేజీ టమాటా ధర.రూ 100 రూపాయలకు పెరిగింది. బీరకాయ కేజీ 80 వంకాయ కేజీరూ 80. చిక్కుడుకాయ కేజీరూ 160.. బోడ కాకర కేజీరూ 200. బెండకాయ కేజీ రూ 80. ఉల్లిపాయ కేజీ రూ 60. గోరుచిక్కుడు కేజీరూ 80.. కేరట్. కేజీరూ 80. సొరకాయ ఒకటి 20 నుండి 30 రూపాయలు. ములకాయ. కేజీ 80. పచ్చిమిర్చి కేజీ రూ 80. ధర పలుకుతుంది రోజంతా పేదవాడు కష్టపడిన కూలి డబ్బులు కూరగాయలకు సరిపో నీ పరిస్థితి. మార్కెలో ఇస్తానుసారంగా కూరగాయల ధరలు పెంచుతున్నారు. అదేమిటని ప్రశ్నిస్తే అకాల వర్షాలకు తోటలు దెబ్బతినడంతో దిగుబడి తగ్గి ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో కూరగాయ ధరలు అమాంతంగా పెరగటంతో పేదవాడు కొనలేని తినలేని పరిస్థితి. కూరగాయల కంటే చికెన్ కొనడమే మేలని ప్రజలు అంటున్నారు. అధికారులు స్పందించి కూరగాయల ధరల నియం త్రణ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు....

# మిషన్ భగీరథ నీళ్లు రాక అల్లాడుతున్న కాకరవాయి




నిజం చెబుతాం అక్టోబర్ 6 తిరుమలాయపాలెం , తిరుమలాయపాలెం మండలం పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలలో మంచినీటి కష్టాలు మొదలైనాయి సెప్టెంబర్ ఒకటో తారీకు నాడు వచ్చిన భారీ వర్షాలకు కొట్టుకుపోయిన మిషన్ భగీరథ పైప్ లైన్లను ఇప్పటివరకు రిపేరు చేయించలేని కారణంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు కాకరకాయ హస్నాబాద్ రఘునాధపాలెం పైనంపల్లి జూపెడ కాకరవాయి పైనంపల్లి సోలిపురం సుద్ధ వాగు తండా ముజాహిద్ పురం ఏనుకుంట తండా అన్ని గ్రామ పంచాయతీలకు మంచినీటి సరఫరా నిలిచిపోయి ఉన్నది కానీ ఇప్పటివరకు నెల రోజులు గడిచిన ఆ పైపులైను రిపేర్లు చేయించలేకపోయినారు దాని కారణంగా గ్రామపంచాయతీలలో మంచినీటి సౌకర్యాలు లేకుండా ఉన్నాయిఏ గ్రామానికి మంచినీటి సమస్య ప్రధాన సమస్యగా మారింది ప్రభుత్వాధికారులకు చెప్పిన గాని ఏ ప్రభుత్వాధికారి పట్టించుకోవడం లేదని గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు కొన్ని గ్రామాలలో అయితే గ్రామపంచాయతీ ట్రాక్టర్ల ద్వారా మంచినీటి సరఫరా కాకరవాయి లో జరిపించుకుంటున్నారు, మరి కొన్ని చోట్ల ఈరోజు బీరోలు మేజర్ గ్రామపంచాయతీలో సగం ఊరికి వాటర్ సప్లై అవుతుంది. మరో సకం ఊరికి వాటర్ సప్లై అవ్వట్లేదని గ్రామస్తులు తెలియపరిచినారు ప్రధానంగా ఎస్సీ కాలనీకి సంబంధించి గత నెల రోజుల నుంచి గ్రామపంచాయతీలో ఉన్న బోర్ల ద్వారా కూడా నీరు అందించలేకపోతున్నారని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా గాని పట్టించుకోవటం లేదని వారు విన్నవించుకుంటున్నారు నెలరోజుల నుండి తాగునీరు లేక ఇక్కడ ఉన్న బోర్ల ద్వారా నీటిని తీసుకొని ఆ బోరు లో వచ్చే వాటరు మురుగువాసనతో అందులో పురుగులు నానా రకాల క్రిమి కీటకాలు తో వస్తున్నాయని వాటిని వాడడం ద్వారా మాకు వ్యాధులు సంభవిస్తున్నాయని ఇక్కడ గ్రామస్తులు తెలియపరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి కనీసం మాకు ఊర్లో ఉన్న మోటార్ పంపుల ద్వారానైనా నీటిని సప్లై చేయవలసిందిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు

## కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లు పంపిణీ

### - కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు జడ్పీ హైస్కూల్ నందు కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గీత కార్మికులకు కిట్లు అందచేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది గౌడ్ కార్మికుల రక్షణ కొరకు ఏర్పాటుచేసిన సేఫ్టీ కిట్లు ప్రభుత్వ అందజేయడం ఒక మంచి కార్యక్రమంఅని అనేకమంది కల్లు గీత కార్మికులు చెట్లు ఎక్కే సమయంలో అదుపుతప్పి ప్రమాదవశాత్తు మరణిస్తున్నారని ఈ మరణాలను దృష్టిలో పెట్టుకుని కల్లు గీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వచ్చి వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న వారికి అన్ని రకాలుగా వాళ్లను బలోపేతం చేయాలని సురక్షితంగా సేఫ్టీగా కులవృత్తిని చేసుకునే విధంగా సేఫ్టీ కిట్లు ప్రభుత్వం అందజేస్తుందని ఒక కిట్టు విలువ 12000 వేరు అని శిక్షణ పొందిన 75 మంది కల్లు గీత కార్మికులకు అందజేశారు ఎవరికైనా కిట్లు రాని వారు ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా డిబిసి అధికారి ఇందిరా ఎంపీటీవో శ్రీనివాస రావు మణుగూరు సీఐ రాజిరెడ్డి గౌడ్ సంఘం జిల్లా, మండల నాయకులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం నూతన కార్యదర్శిగా ఎస్కే అంకుశం ఏకగ్రీవంగాఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనపురం సిపిఎం పార్టీ శాఖ మహాసభ జరిగింది నూతన కార్యదర్శిగా ఎస్.కె అంకుశం ఎన్నికయ్యారు ఈకార్యక్రమానికి సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు అదేవిధంగా మాట్లాడుతూ నూతన కార్యదర్శిగా ఎన్నికైన అంకుశం ప్రజా ఉద్యమాలు ప్రజల తరపున నిరంతరం పోరాటాలకు ముందుకు రావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పైన మోపుతున్న బారాలపై ప్రజావ్యతిరేకంగా విధానాలని తిప్పి కొట్టాలని ప్రజల పక్షాన నిలబడి పనిచేయటానికి ముందుకు రావాలని అన్నారు .ఇటీవల కురిసిన వర్షాలకు రైతు పొలాలు, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని గోదావరి నీటిలో మునిగి పత్తి వరి పొలాలు నష్టపోయిన రైతులకి ఎకరానికి 25000 ఇవ్వాలని అన్నారు ఎటువంటి షర్తులు లేకుండా రైతు రుణమాఫీ 2. లక్షలు చేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని వారికి ఇంద్రమ్మ ఇల్లు స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఇవ్వాలని స్థలం లేని వారికి స్థలం ఇచ్చి ఇంద్రమ్మ ఇల్లు కట్టించాలని అన్నారు. అదేవిధంగ అంజనాపురం గ్రామంలో మౌలిక సదుపాయాలు డ్రైనేజీ రోడ్లు మంచినీరు సమస్యలు పరిష్కారం చేయాలని ప్రజలకి ఇబ్బంది లేకుండా అధికారులు గ్రామ అభివృద్ధిని చేయవలసిన అవసరం ఉందని, విషజ్వరాలు గ్రామాల్లో విస్తరిస్తుందని హెల్త్ క్యాంపులు పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంకుశం ఓల్డీ, సహెుద్దు హుస్సేన్, ఎస్.కె కాసిం,ఎస్.కె కరీం, సహెుద్దు సెమ్సిర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక ఆరోపణలు

### - మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్
### - అక్రమకేసులు పెట్టి వేదించడం మీకు అలవాటు
### - కబ్జాలు, నోటీసు లు, సెటిల్మెంట్ లు కుదరక పొతే అక్రమ కేసులతో దోచుకుంది మీరు కదా...
### - మీ దౌర్జణ్యానికి నిరాశ్రాయులు అయిన్ది ఎంతమందో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారు గెలిచినా 10 నెలల కాలంలోనే అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి నిత్యం ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ అనునిత్యం ప్రజా సమస్యలపై తపన పడుతున్న ఎమ్మెల్యే కు వస్తున్న ప్రజాధరణం చూసి ఓర్చుకోలేక వాళ్ళ ఉనికి కోసం టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, వాళ్ళ బృందం పినపాక ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేసుకుంటూ పబ్బం గడుపుకోవడం విడ్డూరంగా ఉంది గత వాళ్ళ పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని వాళ్ళ వినాలని అధికారులపై ఒత్తిడి తెచ్చి నెలకు ఒక అధికారిని ట్రాన్స్ఫర్ చేసుకుంటూ భయభ్రాంతులకు గురిచేసి వాళ్ల చెప్పు చేతుల్లో పెట్టుకొని అరాచకాలు సృష్టించిన నైజం మీది ఇది ప్రజలు గమనించే ఎంతో వేదన అనుభవించి మీకు తగిన బుద్ధి చెప్పారు.. సౌమ్యుడు, మృదుస్వభావి, ప్రజా సేవకుడు, అయిన పాయం ను అత్యధిక మెజార్టీతో గెలిపించారు తప్పుడు ప్రచారాలు మానుకొని చేసిన తప్పులను ఎలా సరిదిద్దుకోవాలని ఆలోచించండి మీరు పెట్టిన అక్రమ కేసులు కబ్జాలు మీ వల్ల బలైపోయినటువంటి కుటుంబ ల ఆధారాలతో సహా నిరూపిస్తాం దమ్ముంటే చర్చకు సిద్ధమా....రాష్టం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పినపాక లో పాయం నాయకత్వం లో అధికారులు స్వేచ్ఛగా నిజాయితి గ బాధ్యతగ పనిచేస్తున్నారు మీ ఉనికి కోసం నిందలు వేయడం మానుకోవాలి ఎమ్మెల్యే పాయం పైన నిరదరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదు మిమ్ములను కాంగ్రెస్ కార్యకర్తలు నియోజకవర్గం లో తిరగనియకుండా ఆడుకొని తగిన గుణపాఠం చెప్పక తప్పదు అని హెచ్చరించ్చారు

## వినాయక నగర్ లో కనకదుర్గ అమ్మవారి నవరాత్రులు

### - విగ్రహ దాత శ్రీరాం హరికృష్ణ స్రవంతి దంపతులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ అక్టోబర్ 6 (నిజం చెబుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం- దసరా అంటేనే అమ్మవారి కనువిందు పండగ. మణుగూరు మండలం వినాయక నగర్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దుర్గామాత అమ్మవారు బాలా త్రిపుర సుందరి గా దర్శనమిచ్చారు. విగ్రహ దాత శ్రీరాం నరసింహస్వామి మణెమ్మ కుమారుడు కోడలు హరికృష్ణ స్రవంతి కుమార్తె రమ్యకృష్ణ అల్లుడు మచ్చ వెంకటేశ్వర్లు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రలు సమర్పించిన వారు ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మ వారిని భక్తి శ్రద్దలతో పూజించిన వారికి ఎలాంటి కష్టలైన తొలిగిపోతాయాని పురాణాలు కూడా చెబుతాయి అని అన్నారు. బాల త్రిపుర సుందరి అమ్మవారికి నైవేద్యంగా కట్టె పొంగలి రవ్వ కేసరి పులిహోర ఎంతో ఇష్టమని ఆ నైవేద్యం అమ్మవారికి పెట్టడం జరిగిందని తెలిపారు. వారి దంపతులు పూజలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుసుకున్నారు ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు వినాయక నగర్ భక్తులు అమ్మవారి సన్నిధికి చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో రామ్మూర్తి శంకర్ ప్రసాదు నీలమయ్య సాయి ప్రసాదు వెంకటేశ్వర్లు నరసింహారావు రాజ టైలర్ శ్రీనివాస్ మధు రాంబాబు సత్యనారాయణ బాణాల రాంబాబు బ్రహ్మచారి శివాజీ శాంత కుమార్ క్రాంతి కుమార్ మరియు వినాయక నగర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 6 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం పరిధిలోని పడకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతు చనిపోవడం జరిగింది.ఈ విషయం పడకల్ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గొలుసాం శ్రీశైలం, గోవిందు,జంగయ్య, మాజీ వార్డ్ మెంబర్ అత్తెన పాండు, మాజీ వార్డ్ నెంబర్ అనిత,ఎల్లయ్య, బర్ల సత్యనారాయణ, జల్లాల జై హింద్ బత్తుల వెంకటయ్య, బట్టు వెంకటయ్య, మర్రి కృష్ణయ్య, చింపిరి మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.